
# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 8 ❖ June 2022



# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

***Chowdary 'Charlie' Yalamanchili, President***

**www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com**

**(281) 444-1585 Phone • (832) 415-0333 Fax**

**4420 Cypress Creek Parkway • Houston, TX 77068**

EQUAL HOUSING OPPORTUNITY

Volume-29 Issue-8
June 2022

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: లోకాభిరామం
చిత్రకారుడు: శీలా వీర్రాజు




తానా, సామినేని ఫౌండేషన్ సహాయం
14

TANA Bay Area Kids Sushumna Kriya Yoga
16



తానా ఫౌండేషన్ అంబులెన్స్ వితరణ
15






తానా తెలుగుతేజం భాషాపటిమ పోటీల విజేతలు
24



చార్లెట్ తానా మదర్స్ డే సెలబ్రేషన్స్
20

TANA AG FinTax Cricket Cup-2022
34



డాలస్‌లో తానా క్రికెట్ సంబరాలు
31




## ఇంకా...


| | | |
|---|---|---|
| Editorial | ... | 05 |
| TANA President's Message | ... | 06 |
| TANA Executive Committee | ... | 08 |
| TANA Regional Coordinators | ... | 09 |
| TANA Board of Directors | ... | 10 |
| TANA Foundation | ... | 11 |
| TANA Foundation Donation Form | ... | 12 |
| TANA EC Coordinators | ... | 16 |
| తానా మెడికల్ సప్లైస్ డొనేషన్ ప్రాజెక్టుకు అగ్ని ప్రమాదం | ... | 18 |
| Bay Area TANA Patasala Annual Day | ... | 28 |
| TANA Mid-Atlantic CPR Workshop | ... | 30 |
| Cleveland AG Fin Tax Cricket Cup-2022 | ... | 34 |
| Charlotte AG Fin Tax Cricket Cup-2022 | ... | 36 |
| కథ - మనసులోని కుంచె - శీలా వీర్రాజు | ... | 40 |
| వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి సితార-4 | ... | 48 |
| కవిత - పొలాలు గెలిచాయి - దర్భశయనం శ్రీనివాసాచార్య | ... | 56 |



## సంపాదకీయం

తానా సభ్యులకీ, పాఠకులకీ, అందరికీ 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు!

అమ్మ సంగీతం అయితే, నాన్న సాహిత్యం.

ప్రతి మనిషీ కేవలం స్వరాలతోనే పాట పాడుకోగలరు. ఒక పాట విరియాలంటే సంగీతానికి సాహిత్యం చేరువవ్వాలి.

అప్పుడే ఆ రాగం ఎడల అనురాగం వెల్లివిరుస్తుంది. బ్రతుకు పాటకి రెండూ అవసరం.

వేగం పెరిగిన జీవితాల్లో 'ఫాదర్స్ డే' వంటివి అవసరం. ఒక స్పర్శా, ఒక ఆలింగనమే చాలు. ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

ఎత్తు ఎదగడమే కాదు; హత్తుకునే గుణం కూడా అవసరం- ఈ వేగభరితమైన జీవితాల్లో.

ఉపద్రవాలూ, యుద్ధాలూ మొదట్లో భయపెట్టినా, రాను రానూ అలవాటయిపోతాయి. కోవిడ్‌లాగానే యుక్రెయిన్ పై యుద్ధం కూడా అలవాటయిపోయింది. ప్రజల జీవితాల్లో మాస్కులూ, మారణహోమాలూ అలవాటయిపోయినట్లుంది. బాధా, నష్టమూ తగిలేది సైనికుల కుటుంబాలకే. ఏదైనా నష్టపోయేది ప్రజలే! ద్వేషాలపై నిర్మింపబడ్డ రాజ్యాలు ఎంతో కాలం నిలవలేవని చరిత్ర చెబుతూనే వుంది. చెవిటివాడి ముందు శంఖం ఎప్పటికీ పరాజితే.

అనివార్య కారణాల వలన ఈ సంచిక ఆలస్యంగా వచ్చింది. ఇలాంటి ఆలస్యం ముందు ముందు జరక్కుండా చూసుకుంటాం.

ఈ సంచికలో వ్యాసాలూ, కథలూ, సినిమా కబుర్లూ, తానా సంస్థ విశేషాలు మిమ్మల్ని అలరిస్తాయని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

**తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యవర్గానికీ అందరికీ 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు!**

ప్రతి మనిషికి పుట్టుకతోనే అమ్మతో అనుబంధం ఏర్పడుతుంది. కాస్త ఎదిగిన తర్వాతే నాన్నతో అనుబంధం, చనువూ పెరుగుతాయి. అమ్మ అద్దం అయితే నాన్న కళాయిపూత. ఏ మగవాడికయినా నాన్న అయినప్పుడే నాన్న విలువ తెలుస్తుంది.

అమెరికాలో వేసవికాలం వచ్చిందంటే తానా తరపున పిల్లల కోసం ఎన్నో క్యాంపులు చేయడం రివాజు.

*TANA North Central Team* ఆధ్వర్యంలో- ర్యూబిక్ క్యూబ్ క్యాంపు, పైతాన్ ప్రోగ్రామింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కేన్సర్ బారి నుండి విముక్తి కలిగిన ముగ్గురు విద్యార్థులకి తానా చేయూత కార్యక్రమం తరపున సురేష్ పుట్టగుంట స్కాలర్‌షిప్స్ అందించారు.

అలాగే మురళి తాళ్లూరి సమర్పణలో, ఖమ్మం జిల్లా, కారేపల్లి గ్రామంలో 'తానా' ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపు విజయవంతంగా నిర్వహించాము.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్)లు సంయుక్తంగా శ్రీ జొన్నవిత్తుల వారి ఆధ్వర్యంలో యజ్ఞేశ్వర శతకము పద్యగాన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాయి.

ఇంకా- తానా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తానా పాఠశాల' న్యూయార్క్ నగర విభాగం 'పాఠశాల వార్షికోత్సవం' సంకెన్ మెడో పార్కులో ఘనంగా జరిగింది. దాదాపు 100 మంది పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆహుతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇవి కాకుండా తానా ఫౌండేషన్ తరపున మెరిట్ విద్యార్థులకి లాప్‌టాప్‌లు అందించారు.

## President's Message

ఇలా ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న తానా కార్యవర్గ సభ్యులకీ, వలంటీర్లకీ ప్రత్యేక ధన్యవాదాలు.

వీరందరి కృషే తానాకి పెద్ద వరం.

వచ్చే ఏడాది 23వ తానా మహాసభలు అంగరంగ వైభవంగా జరుపుదామన్న ఆశయంతో ఈసారి రవి పొట్లూరిని కన్వీనర్‌గా తానా కార్యవర్గం ఎంపిక చేసారు.

తానాలో రీజినల్ కోఆర్డినేటర్ నుంచి కార్యదర్శి వరకు పలు పదవులు నిర్వహించి, తానా కార్యక్రమాల నిర్వహణలో విశేష అనుభవమున్న పొట్లూరి రవిని కన్వీనర్‌గా ఎన్నుకోవడం సంతోషంగా వుంది.

ఇహ క్రీడల విషయానికి వస్తే- తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి చొరవ తీసుకొని ముందుగా బోస్టన్‌లో 5కె వాక్/రన్ విజయవంతంగా నిర్వహించారు.

న్యూ ఇంగ్లండ్ రీజినల్ కో-ఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్ గడ్డం ఆధ్వర్యంలో 16 జట్ల కూర్పుతో తానా క్రికెట్ టోర్నమెంట్ జరిగింది.

తెలుగుభాష, సాహిత్య వికాసానికి 'మేము సైతం' అన్న శీర్షికతో జూన్ 26న తానా ప్రపంచ సాహిత్య వేదిక 37వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం నిర్వహించింది. ఈ సభలో సాహితీ ప్రముఖులు శ్రీ వెల్చేరు నారాయణరావు, శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు.

ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరికీ తానా తరుపున ధన్యవాదాలు. వారందరి శ్రమే తానాకి బలం.

జూలై, ఆగస్టు నెలల్లో అనేక ఔత్సాహిక కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. వాటి వివరాలు తానా వెబ్‌సైటులో ప్రచురిస్తాము.

అమెరికాలో వేసవి వచ్చిందంటే అందరికీ ఉత్సాహమే. అందుకే కోవిడ్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆశిస్తున్నాను.

మరలా వచ్చే నెలలో మరిన్ని మంచి కార్యక్రమాల వివరాలతో మీ ముందుకు వస్తాము.

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



### Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair

## తానా ఆదరణ

# చిట్టి తల్లికి తానా, సామినేని ఫౌండేషన్ సహాయం

బస్వాపురానికి చెందిన 14 నెలల బాలిక పూర్విక బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతోంది. ఈ చిన్నారి తొలి శస్త్ర చికిత్సకు రూ. 6 లక్షలు ఖర్చవుతున్న నేపథ్యంలో ఖమ్మం నగరానికి చెందిన దొడ్డా రవి చిన్నారి పరిస్థితిని తానా, సామినేని ఫౌండేషన్ సభ్యులకు వివరించడంతో స్పందించి రూ. 2 లక్షలు సాయం అందించడానికి ముందుకొచ్చారు. సామినేని రవి లక్ష రూపాయలు సాయం అందించగా, ఎన్‌ఆర్‌ఐలు రాజా కసుకుర్తి, శశాంక్ యార్లగడ్డ, సుమంత్ రామిశెట్టి, సతీశ్ వేమూరి, శిరీష తూనుగుంట్ల కలిసి మరో లక్ష రూపాయలను సాయంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రి పేరుతో చెక్కు అందించారు. హైదరాబాద్‌లో చిన్నారి తల్లిదండ్రులకు రెండు లక్షల రూపాయల చెక్కును తానా మాజీ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి ద్వారా అందించటం జరిగింది.

రాధాకృష్ణ ఆళ్ల, బండి నాగేశ్వరరావు, చిరంజీవి కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయం అందించనందుకు చిన్నారి పూర్విక తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాగా పూర్వికకు తొలి సర్జరీని రెయిన్‌బో హాస్పిటల్ వారు విజయవంతంగా నిర్వహించారు.





# తానా ఫౌండేషన్, పాలడుగు సుబ్రహ్మణ్యంగారి ఆంబులెన్స్ వితరణ

పాలడుగు సుబ్రహమణ్యంగారు ఐ బ్యాంకుకు అంబులెన్స్ అవసరం ఉందని వారి కుమారుడు పాలడుగు శ్రీకాంత్, డేటన్ (ఓహాయో)వాసి దృష్టికి తీసుకురాగా, శ్రీకాంత్ స్పందించి ఎనిమిది లక్షల విలువైన అంబులెన్స్‌ను వారి తండ్రి చేతుల మీదుగా కాకినాడకు చెందిన బాదం బాలక్రిష్ణ ఐ బ్యాంక్ (కాకినాడ ఐ బ్యాంక్)కు అందచేసారు.






Razberry's
Making Moments Memorable

YOUR DAY ... YOUR VISION

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

# TANA Bay Area KIDS SUSHUMNA KRIYA YOGA





TANA Northern California Team organized a simple yet most effective "In-Person" meditation session KIDS SUSHUMNA KRIYA YOGA, in Milpitas, California in association with Divya Babaji Sushumna Kriya Yoga Foundation, India.

This unique meditation session received a huge response from BayArea Telugu Community and all the participants appreciated the content and quality of the meditation/yoga presentation.

The event lead organizer, Ram Thota, Regional Representative, Northern California thanked the main presenter of the event Sri Shiv Shukla Jee, and thanked all the event attendees and representatives from TANA team.



## TANA EC COORDINATORS



**Tagore Mallineni**
*Media Coordinator*



**Srinivas Kukatla**
*Event Coordinator*



**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# తానా మెడికల్ సప్లైస్ డొనేషన్ ప్రాజెక్ట్‌కు అగ్ని ప్రమాదం

ప్రియమైన తానా సభ్యులకు,

మనం చేసే పని మంచిదైతే ప్రపంచమే మనకి తోడుగా ఉండి మన పని నెరవేరుస్తుంది అంటారు. కానీ ఒక్కోసారి విధి చూసే చిన్నచూపు ముందు మానవ ప్రయత్నం చిన్నబోతుంది. ఇలాంటి సంఘటనే ఒకటి అహర్నిశలు తెలుగు ప్రజల సేవకై పరితపించే తానా వారికి ఎదురయ్యింది. మానవతా దృక్పథంతో చేసే కార్యక్రమాల్లో ఇటువంటి సంఘటన జరిగితే అందులోని నిజానిజాలను తెలుసుకుని సంయమనంతో స్పందించవలసిందిగా అందరినీ కోరుతున్నాము. అలాగే తానా చేసే సేవలో అంతర్భాగమైన తానా కుటుంబ సభ్యులకి కూడా జరిగిన నిజాలు తెలియాల్సిన అవసరాన్ని గుర్తించి పారదర్శకంగా ఈ వివరాలు అందించే ప్రయత్నం చేస్తున్నాము. అసలేం జరిగింది అంటే..

**జూన్ 2021:** నిత్యం ప్రవాస భారతీయులు మరియు భారతదేశంలోని తెలుగు ప్రజల సేవకై కృషిచేసే తానా ఫౌండేషన్ నార్త్ వెస్ట్ మెడికల్స్-చికాగో వారి గొప్ప ఔదార్యంతో సుమారు 3 మిలియన్ల అమెరికన్ డాలర్ల విలువైన కరోనా సంబంధిత సహాయ సామాగ్రిని ఇరు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**ఆగస్టు 2021:** నార్త్ వెస్ట్ మెడికల్స్-చికాగో వారి సహాయంతో కొనుగోలు చేసిన కోవిడ్ సహాయ సామాగ్రిని తానా ఫౌండేషన్ నాయకత్వ సహకారంతో అమెరికాలోని పేరెన్నికగన్న రవాణా సంస్థ హపగ్ లాయిడ్ సంస్థ ద్వారా సముద్ర మార్గాన తెలుగు రాష్ట్రాలకు చేరవేసేందుకు ఒప్పందం కుదుర్చుకొన్నాము.

అక్టోబరు 2021: కరోనా సమయంలోని వివిధ ప్రభుత్వ పరిమితులను దాటుకుని చికాగోలోని వివిధ గోడౌన్ల నుండి భారీ లారీల ద్వారా సామాగ్రిని తెప్పించడం జరిగింది. కరోనా విజృంభిస్తున్న సమయంలో ఇటువంటి భారీ రవాణాకి రైల్వేట్రాకు సమస్య వంటి ఎన్నో ఆటంకాలను దాటి, దాదాపు 20 కంటైనర్లలో విశాఖ పోర్టుకు ఈ విలువైన సామాగ్రిని తానా ఫౌండేషన్ నాయకత్వ సమన్వయంతో పంపడం జరిగింది.

**జనవరి 2022:** సముద్రం ప్రయాణంలోని విపరీతమైన వాతావరణ పరిస్థితులను తట్టుకుని దాదాపు మూడు నెలల తరువాత జనవరి 2022లో తానా ఫౌండేషన్‌చే పంపబడిన విలువైన సామాగ్రి వైజాగ్ పోర్టు చేరింది.

**ఫిబ్రవరి 2022:** పోర్టుకు చేరిన తరువాత అధికమైన షిప్మెంట్ల రద్దీ కారణంగా పోర్టు డాక్‌యార్డ్‌లో స్థలం కోసం కొన్ని వారాలు వేచి చూడవలసిన పరిస్థితి వచ్చింది.

**మార్చి 2022:** డాక్‌యార్డ్‌లో స్థలం దొరికిన తరువాత, దాదాపు 20 కంటైనర్ల భారీ సామాగ్రి వల్ల కస్టమ్స్ క్లియరెన్సు కోసం ఎంతో సమయం పట్టింది. ఈ సందర్భంగా తానా ఫౌండేషన్ భారత రెడ్‌క్రాస్ సంస్థ సహాయం కోరడం, వారు అంగీకరించడం జరిగింది. అలాగే భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు ఈ కరోనా సహాయ సామాగ్రిని పంపిణీ చేయడానికి కూడా భారత రెడ్‌క్రాస్ సంస్థ సహృదయంతో అంగకరించడం జరిగింది. దీనికి కొంత సమయం పట్టింది.

**ఏప్రిల్ 2022:** రవాణాలోని జాప్యానికి షిప్పింగ్ కంపెనీ డెమ్మరేజ్ చార్జెస్ కింద దాదాపు ముప్పై లక్షల రూపాయలను కట్టవలసిందిగా ఆదేశించడం, తానా ఫౌండేషన్ వారితో మాట్లాడి, ఈ కార్యక్రమం వెనుక ఉన్న లాభాపేక్షలేని గొప్ప ఉద్దేశం హపగ్ లాయిడ్ సంస్థ వారికి తెలియజెప్పి ఈ చార్జీలకు మినహాయిపు పొందటం జరిగింది. దీనికి కొంత సమయం పట్టడం జరిగింది. సినర్జీ అనే సంస్థ సహాయంతో వైజాగ్ రెడ్‌క్రాస్ సంస్థ వారి సహకారంతో 20 కంటైనర్లలోని సామాగ్రిని దింపి కంటైనర్లను షిప్పింగ్ సంస్థకు తిరిగి ఇవ్వడం జరిగింది. ఏప్రిల్



నెలలో వచ్చిన భారీ తుఫాను కూడా ఈ కార్యక్రమాలకు కొంత ఆటంకం కలిగించింది. ఈ జాప్యానికి వైజాగ్ పోర్టు సుమారు 20 లక్షల రూపాయల జరిమానా విధించింది. వైజాగ్ రెడ్‌క్రాస్ సంస్థలోని శ్రీ శివారెడ్డిగారు, పోర్టు సెక్రెటరి సహాయంతో ఈ జరిమానాను రద్దు చేయించారు.

**మే 2022:** కొన్ని నెలల తరబడి చేసిన శ్రమకి ఒక కార్యరూపం ఇచ్చే ఉద్దేశంతో కరోనా సహాయ సామాగ్రి పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ రెడ్‌క్రాస్ సంస్థతో ఒక ప్రణాళిక రచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సామాగ్రిని రెడ్‌క్రాస్ సంస్థ వారికి అందజేశాము. వారు ఈ సహాయ సామాగ్రిని షిప్పింగ్ యార్డ్ నుండి గాజువాకలోని శ్రావణ్ షిప్పింగ్ సంస్థలో పెట్టించారు.

**జూన్ 2022:** జూన్ నెల రెండవ వారంలో మాన్య ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించే ఉద్దేశంతో గుంటూరు మరియు నెల్లూరు ప్రాంతాలకు పంపించే ప్రణాళిక రచించడం జరిగింది. ఈలోగా అనుకోని అవాంతరం ఆశనిపాతంలా ఎదురయ్యింది. జూన్ 1, 2022 నాడు వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుని, భారీ ఉరుములు మెరుపులతో కూడిన దాదాపు గంటకు 165 కిలోమీటర్ల వాయు వేగంతో వీచిన గాలుల కారణంగా శ్రావణ్ షిప్పింగ్ సంస్థలో గొడౌన్లలో షార్ట్ సర్క్యూట్ సంభవించి కోవిడ్ సహాయ సామాగ్రి అంతా బుగ్గి పాలవ్వడమే కాకుండా పలువురు ప్రాణాలు ప్రాణాంతకంగా మారడం ఒక అత్యంత దురదృష్టకరమైన సంఘటన.

ఎంతో ఉన్నత భావాలతో శ్రమించే తానా సంస్థ సభ్యులు, నాయకత్వం యొక్క కృషి ఇలా అగ్నికి ఆహుతి కావడం అత్యంత దురదృష్టకరం. దీనికి తానా సంస్థ తన తీవ్ర విచారం వ్యక్తం చేస్తుంది. తదుపరి చర్యల్లో భాగంగా ఈ దుర్ఘటనకి కారణాలను విశదీకరించి దగ్ధమైన సహాయ సామాగ్రికి ఇన్సూరెన్సు వచ్చే అవకాశాలను తానా సంస్థ రెడ్‌క్రాస్ వారి సహాయంతో పరిశీలిస్తుంది. మనం ఎంత శ్రమించినా ఒక్కోసారి ప్రకృతి వైఫల్యాల కారణంగా మన చేతిలో లేని విషయాల వల్ల ఇలా జరగడం, అనుకున్న ఫలితం రాకపోవడం మన దురదృష్టం.

కరోనాపై ప్రపంచం చేసే యుద్ధంలో తానా కూడా ఎన్నో రకాలుగా భాగస్వామ్యం అయ్యింది. ఎన్నో సహాయ కార్యక్రమాలను చేపట్టి తన వంతు కృషి చేసింది. ఈ విషయంలో కూడా తానా ఎంత శ్రమ పడిందో, ఎంతమంది సభ్యులు తమ కుటుంబ సమయాన్ని వెచ్చింది, గొప్ప ఉద్దేశంతో పాటుపడి ఉంటారో అందరూ అర్థం చేసుకోగలరని భావిస్తున్నాము. ఈ సంఘటనలోని లోతుపాతులు తెలుసుకోకుండా కొందరు అవాస్తవాలను ప్రచారం చేయడం దురదృష్టకరం. తానా సంస్థ ఎల్లప్పుడూ పారదర్శకతకు కట్టుబడి ఉంటుంది అని ఘంటాపథంగా చెప్తున్నాము. ఈ విషయానికి సంబంధించి ఎటువంటి సమాచారమైనా ఇవ్వడానికి తానా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని మరొక్కసారి మనవి చేస్తున్నాము.

**లావు అంజయ్య చౌదరి**
తానా అధ్యక్షులు

**యార్లగడ్డ వెంకటరమణ**
తానా ఫౌండేషన్ చైర్మన్




# అమ్మకు ఆనందం + ఆహ్లాదం + నీరాజనం = చార్లెట్ తానా మదర్స్ డే సెలబ్రేషన్స్

మే 6 న ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' అపలాచియన్ ప్రాంతంలోని చార్లెట్ నగరంలో నిర్వహించిన మదర్స్ డే సెలబ్రేషన్స్ అమ్మకు నీరాజనం పలికాయి. తానా ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి, విమెన్ ఎంపవర్‌మెంట్ ఛైర్ మాధురి ఏలూరి ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌కి 400 మందికి పైగా మహిళలు హాజరయ్యారు.

ముందుగా ఆహుతులందరికి మదర్స్ డే శుభాకాంక్షలతో స్వాగతం పలికి, విఘ్నేశ్వరుడిని సేవిస్తూ పాడిన పాటతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. వర్జీనియా నుంచి అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఫ్యాషన్ మోడల్ చైతన్య పోలోజు పరిచయం అనంతరం అందరితో కలివిడిగా తిరుగుతూ కార్యక్రమానికి వన్నె తెచ్చారు.

అబ్బురపరిచిన సోలో, గ్రూప్ నృత్యాలు, స్కిట్లు, ఫ్యాషన్ షో, ఆట పాటలు- ఇలా ప్రతి ఒక్క కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రెండు తరాల అమ్మల ఫ్యాషన్ షో ఈ మదర్స్ డే సెలబ్రేషన్స్‌కే హైలైట్. దీంతో అందరూ తమ తమ అమ్మలతో మధురానుస్మృతులను నెమరు వేసుకున్నారు. అలాగే సద్గురు లీడ్ చేస్తున్న సేవ్ సాయిల్ ఉద్యమానికి మద్దతుగా చేసిన నాటకం అందరినీ ఆలోచింపచేసింది.





# HAPPY MOTHER'S DAY



















తెలుగు సినీ నేపథ్యగాయని సత్యయామిని తన పాటలతో ప్రేక్షకులందరినీ ఉర్రూతలూగించింది. బాహుబలి, అఖండ, ఆలా వైకుంఠపురంలో, వకీల్ సాబ్, రాధే శ్యామ్, అరవింద సమేత వంటి తాజా చిత్రాలలోని మెలోడీస్‌తో అబ్బురపరిచింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన మధు నెక్కంటి సమయానుసందార్భంగా పదునైన సంభాషణలతో సమయస్ఫూర్తితో వ్యవహరించారు.

కార్యక్రమానికి ప్రత్యేకంగా విచ్చేసిన తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, టీమ్ స్క్వేర్ ఛైర్మన్ సురేష్ కాకర్ల, అలాగే స్థానిక అపలాచియన్ నాయకులు పురుషోత్తమ చౌదరి గుదె, టాగూర్ మల్లినేని, రమణ అన్నె, సచీంద్ర ఆవులపాటి, రవి నాయుడు, రామ్ అల్లు, కేదార్ బలిసెట్టి, శ్రీపాద కాసులను వేదిక మీదకు ఆహ్వానించగా, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపి, తానా కార్యక్రమాలను వివరించారు.

# FIA HOME FOODS ™ ®

we love food



*It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.*



*Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!*

Foodies In Andhra


#Luv Fia



**TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES PLEASE VISIT OUR WEBSITE**

**www.fiahomefoods.com**


# తానా తెలుగుతేజం భాషా పటిమ పోటీల విజేతలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా, తెలుగు భాషా సాహిత్యం, పరివ్యాప్తికై చేస్తున్న కృషి మీ అందరికీ విదితమే. ప్రవాస దేశాల్లో నివసిస్తున్న పిల్లలు, యువకులకు తెలుగుభాష పై మక్కువ, పటిష్ఠత, అభిరుచి పెంచడం కోసం 'తానా - తెలుగు పరివ్యాప్తి కమిటీ' ఆధ్వర్యంలో జూన్ 4, 5 తేదీలలో జూమ్‌లో 'తానా తెలుగుతేజం పోటీలు' నిర్వహించింది. తానా-తెలుగు పరివ్యాప్తి కమిటీ ఛైర్మన్ చినసత్యం వీర్నపు పోటీలు ప్రారంభించి, ఈ పోటీలు కార్యరూపం దాల్చడానికి డా. ప్రసాద్ తోటకూర మదిలో నుంచి పుట్టిన ఆలోచన అని, అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన శ్రీ చొక్కాపు వెంకటరమణ, డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పోటీలు నిర్వహించడానికి దాతలుగా వున్న డా. ప్రసాద్ తోటకూర, చినసత్యం వీర్నపు, మురళి వెన్నం, రవి పొట్లూరి, వెంకట రాజా కసుకుర్తి, లోకేష్ నాయుడు కొణిదల, శ్రీకాంత్ పోలవరపు, న్యాయనిర్ణేతలుగా వున్న శ్రీమతి రాజేశ్వరి నల్లాని, డా. గీతామాధవి, రాధిక నోరిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ 'తానా-తెలుగుతేజం పోటీలు' వినూత్నంగా నిర్వహించడానికి బీజం వేసి, శ్రీకారం చుట్టి, పోటీల రూపకల్పన చేసిన డా. ప్రసాద్ తోటకూర, చినసత్యం వీర్నపు, పుస్తక రచన చేసిన కేంద్ర సాహిత్య అవార్డ్ గ్రహీత శ్రీ చొక్కాపు వెంకటరమణలను అభినందించారు. 'తానా-తెలుగుతేజం పోటీలు' మూడు విభాగాలలో (కిశోర, కౌమార, కౌశల) పోటీలు నిర్వ










## 'తానా-తెలుగుతేజం పోటీలు'లలో విజేతలు వీరే...

### కిశోర (5-10 సంవత్సరాలు) విభాగంలో

| | |
|---|---|
| మొదటి బహుమతి $101 | శ్రీనిధి యలవర్తి, 9 సం., ప్లేనో, టెక్సాస్ |
| రెండవ బహుమతి $71 | చాణక్యసాయి లంక, 7 సం, మిల్ పిటాస్, కాలిఫోర్నియా |
| మూడవ బహుమతి $51 | వేదాన్షి చంద, 10 సం, మెలిస్సా, టెక్సాస్ |
| కన్సోలేషన్ బహుమతులు | శ్రీనిజ యలవర్తి, 7 సం, ప్లేనో, టెక్సాస్ |
| | ఉదయ్ వొమరవెల్లి, 10 సం, ఇర్వింగ్, టెక్సాస్ |

### కౌమార (11-14 సంవత్సరాలు) విభాగంలో


| | |
|---|---|
| మొదటి బహుమతి $216 | రాధ శ్రీనిధి ఓరుగంటి, 12 సం., సింగపూర్ |
| రెండవ బహుమతి $116 | ఇషిత మూలే, డేటన్, న్యూజెర్సీ |
| మూడవ బహుమతి $58 | సంజన వినీత దుగ్గి, అబు హాలీఫా, కువైట్ |
| కన్సోలేషన్ బహుమతులు | ద్విజేష్ గోంట్ల, 12 సం, ఆస్టిన్, టెక్సాస్ |
| | ఉదయ్ వొమరవెల్లి, 10 సం, ఇర్వింగ్, టెక్సాస్ |

### కౌశల (15-18 సంవత్సరాలు) విభాగంలో


| | |
|---|---|
| మొదటి బహుమతి $316 | ఆదిత్య కార్తీక్ ఉపాధ్యాయుల, 13 సం., అట్లాంటా, జార్జియా |
| రెండవ బహుమతి $216 | షణ్ముఖవిహార్ దుగ్గి, 16 సం., అబు హాలీఫా, కువైట్ |
| మూడవ బహుమతి $116 | యష్మిత్ మోటుపల్లి, 10 సం., ప్లేనో, టెక్సాస్. |
| కన్సోలేషన్ బహుమతులు | గణేష్ నలజుల, 16 సం., ఆబ్రీ, టెక్సాస్ |














ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
తానా-తెలుగు పరివ్యాప్తి కమిటీ ఆధ్వర్యంలో
తానా తెలుగు తేజం పోటీలు - విజేతలు
కౌశల (15-18 సంవత్సరాలు) విభాగం
ఆదిత్య కార్తీక్ ఉపాధ్యాయుల
13 సం., అట్లాంటా, జార్జియా
మొదటి బహుమతి $316
షణ్ముఖ విహార్ దుగ్గి
16 సం., అబు హలీఫా, కువైట్
రెండవ బహుమతి $216
యష్మిత్ మోటుపల్లి
10 సం., ప్లేనో, టెక్సాస్
మూడవ బహుమతి $116
గణేష్ నలజల
16 సం., ఆబ్రీ, టెక్సాస్
కన్సోలేషన్ బహుమతి
కౌమార (11-14 సంవత్సరాలు) విభాగం
రాధ శ్రీనిధి ఓరుగంటి
12 సం., సింగపూర్
మొదటి బహుమతి $216
ఇషిత మూలే
13 సం., డేటన్, న్యూజెర్సీ
రెండవ బహుమతి $116
సంజన వినీత దుగ్గి
అబు హలీఫా, కువైట్
మూడవ బహుమతి $58
ద్విజేష్ గోంట్ల
12 సం, ఆస్టిన్, టెక్సాస్
కన్సోలేషన్ బహుమతి
ఉదయ్ వామరవెల్లి
10 సం, ఇర్వింగ్, టెక్సాస్
కన్సోలేషన్ బహుమతి
కిశోర(5-10 సంవత్సరాలు) విభాగం
శ్రీనిధి యలవర్తి
9 సం., ప్లేనో, టెక్సాస్
మొదటి బహుమతి $101
చాణక్య సాయి లంక
7 సం, మిల్పిటాస్, కాలిఫోర్నియ
రెండవ బహుమతి $71
వేదాన్షి చంద
10 సం, మెలిస్సా, టెక్సాస్
మూడవ బహుమతి $51
శ్రీనిజ యలవర్తి
7 సం, ప్లేనో, టెక్సాస్
కన్సోలేషన్ బహుమతి
ఉదయ్ వామరవెల్లి
10 సం, ఇర్వింగ్, టెక్సాస్
కన్సోలేషన్ బహుమతి


Zoom Meeting
Recording
View
Avirish 1/3
Nagaraju Nalajula
Radhika Nori
Aneesh Patlollaa...
Leave




హించగ, ప్రవాసంలో వున్న వందలాది తెలుగు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు. తానా తెలుగు పరివ్యాప్తి బృందం పిల్లలకు మాతృభాషపై మక్కువ పెంపొందించుటకై, సులభమైన రీతిలో పాఠ్య ప్రణాళికలను పిల్లల వయసునుబట్టి చక్కగా ఆడుతూ పాడుతూ నేర్చుకునేలా రూపొందించడం జరిగింది.

తానా మొట్ట మొదటిసారిగా సరికొత్త పద్ధతిలో మెదడకు మేత, పదవిన్యాసం, పురాణాలు, పద చదరంగం, తెలుగు జాతీయాలు, వేమన పద్యాలు, సుమతీ శతకాలు, మన తెలుగు కవులు, తెలుగులో మాట్లాడడం వంటి సంబంధిత అంశాలు పోటీలలో పొందుపరచి ఒక గైడ్‌లా చేసి పిల్లలకు ఇవ్వడం జరిగింది.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు, కౌన్సిల్ ఏట్ లార్జ్ లోకేష్ నాయుడు కొణిదల, డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు, తానా పూర్వాధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మురళి వెన్నం, తెలుగు పరివ్యాప్తి కమిటి ఛైర్మన్ చినసత్యం వీర్నపు, కమ్యూనిటి సర్వీసెస్ ఛైర్మన్ వెంకట రాజా కసుకుర్తి, రవి పొట్లూరి గెలిచినవారికి పారితోషిక బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న పిల్లలందరికీ ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించారు.

డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన ఈ పోటీలలో పిల్లలకు ఇంటిదగ్గర సరైన తర్ఫీదు ఇచ్చి, పాల్గొనడానికి సహకరించిన తల్లిదండ్రులకు, సహాయ సహకారాలు అందించిన రజని , రజత, ఫణి కంతేటి, తానా పాఠశాల సమన్వయకర్త నాగరాజు నలజులతో పాటు పోటీల గురించి అందరికి తెలియజేసిన మీడియా మిత్రులకు, కార్యకర్తలకు, తానా కార్యవర్గ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

***తానా తెలుగు తేజం భాషా పటిమ పోటీ పుస్తకాలు ఈ క్రింది లంకెలో చూడగలరు***

Category-1 - https://tana.org/uploads/Telugu_Tejam/TANA_Telugu_Tejam_Kishora_Vibhagam-1.pdf
Category-2 - https://tana.org/uploads/Telugu_Tejam/TANA_Telugu_Tejam_Kishora_Vibhagam-2.pdf
Category-3 - https://tana.org/uploads/Telugu_Tejam/TANA_Telugu_Tejam_Kishora_Vibhagam-3.pdf

# Bay Area TANA Patasala Annual Day 2022

‘TANA Patasaala Bay Area Annual Day 2022 was a great celebration with 500+ students and parents attending this grand event. Ram Thota, Regional Representative, TANA Northern California, thanked TANA, BATA & Patasaala Teams, all the kids, teachers, volunteers and the entire TANA Leadership for their extended support in making this event a memorable & grand successful one.



## యువత ప్రతిభకి పట్టం

మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు.
ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే
దయచేసి మాకు తెలియచెయ్యండి. తానాపత్రికలో పరిచయం చేద్దాము.
*Please email to editor@tana.org*




Be a member of India's most lavish club,
Also earn assured rentals from day one to 10 years.

Presenting the world's tallest serviced suites Tower, Hyderabad One. Standing tall with 47 floors, the tower will house world class 1928 fully furnished suites with 397 Sft & 546 Sft sizes to suit multiple requirements. It also will house an extravagant 3 Level Club, exclusive only to suite owners or residents.

TS RERA No. P02400003653

SENSATION INFRACON PRIVATE LIMITED
8-2-616/1, 4th Floor, Saha Building, Road No. 11,
Near Hotel Minerva Grand, Banjara Hills,
Hyderabad, Telangana - 500034
+919949911000 / +919849066666

# TANA MID-ATLANTIC CPR TRAINING AND WORKSHOP

TANA Mid-Atlantic CARES Team has successfully conducted a CPR training program at Harrisburg, PA on May 15th, 2022. The attendees appreciated the workshop and had hands-on CPR training using inflatable manikins. Attendees learned how to provide AED and relieve choking in adults and kids. The workshop trained all the participants to provide CPR in case of emergencies and plan for more in the future with active support from TANA President Shri Anjaiah Chowdary Lavu.

Sunil Koganti, Mid-Atlantic Regional Coordinator thanked all the participants and HARI Temple for providing the premises to conduct the training session. Thanks to Raja Kasukurthi (Community Services Coordinator), Venkat Chimmili (Harrisburg City Coordinator), Sashidhar Jasthy (CARES Chair), Satish Chundru, Gopi Vagvala, Venkata Muppa who helped with the event and to the attendees.














# డాలస్‌లో కోలాహలంగా తానా క్రికెట్ సంబరాలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) డాలస్ స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో 'క్రికెట్ టోర్నమెంట్' ఉత్సాహవంతులైన క్రీడాకారుల నడుమ మే 28 నుంచి 30 మే వరకు అద్భుతంగా నిర్వహించబడింది.

ముందుగా డాలాస్ RVP సతీష్ కొమ్మన, తానా జాతీయ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు, తానా కౌన్సిలర్ ఎట్ లార్జ్ లోకేష్ నాయుడు, తానా DFW స్పోర్ట్స్ సమన్వయకర్త వెంకట్ బొమ్మ, రాజేష్ చెరుకుపల్లి, క్రీడాకారులకు స్వాగతం పలికి, క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. రాబోయే కాలంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ సారథ్యంలో , తానా జాతీయ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ సమన్వయంతో మరిన్ని మంచి మంచి క్రీడా కార్యక్రమాలను మీముందుకు తీసుకు వస్తున్నాం అని, తానా కార్యక్రమాలలో అందరు పాల్గొనవలసిందిగా కోరారు.

క్రీడాకారులు, ఔత్సాహికులు క్రికెట్ ఆట ఆడాలంటే డల్లాసులో మాత్రమే ఆడాలి అనుకునే విధంగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అన్ని హంగులు కలిగిన స్థానిక రసెల్ క్రీక్ పార్కు క్రీడా సముదాయంలో చాలా బ్రహ్మాండంగా నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు గ్ర్యాండ్ స్పాన్సర్‌గా దేవాన్ష్ ల్యాబ్స్, గోల్డ్ స్పాన్సర్‌గా టెక్ స్టార్, ఈవెంట్ స్పాన్సర్స్‌గా శ్రీకాంత్ పోలవరపు, సతీష్ కొమ్మన, రాజా కసుకుర్తి ముఖ్య దాతలుగా వ్యవహరించారు.

ఇరవై జట్లు, మూడు వందల యాభైమంది క్రీడాకారులు, స్వచ్ఛంద కార్యకర్తలు అమితమైన ఉత్సాహంతో పాల్గొన్నారు. అహో అనే విధముగా మంచి ప్రావీణ్యముతో 6లు, 4లు బలమైన షాట్లు కొడుతూ క్రీడాకారులు ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.




















తానా విన్నర్ కప్‌ను టెక్నీ హైర్ టైగర్స్ (కెప్టెన్ గంగాధర్ వంకా & టీమ్), రన్నర్ అప్ కప్‌ను విల్లో వారియర్స్ (కెప్టెన్ రాజా అడైకలసామీ &టీమ్) జట్లు గెల్చుకున్నాయి. విన్నర్స్ టీమ్‌కు $1500 ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీ మరియు మెడల్స్, రన్నర్ అప్ టీమ్‌కు $750 ప్రైజ్‌మనీతోపాటు ట్రోఫీ, మెడల్ ఇచ్చి ఘనంగా సత్కరించారు.

బెస్ట్ బ్యాట్స్‌మన్ ఆఫ్ ది సిరీస్‌గా విల్లో వారియర్ టీమ్ నుంచి ఏకలవ్య, బెస్ట్ బౌలర్ ఆఫ్ ది సీరీస్‌గా రాజా అడైకలసామీ, ఆల్ రౌండర్ ఆఫ్ ది సీరీస్‌గా టెక్నీ హైర్ టైగర్ టీమ్ ఆటగాడు- శివశంకర్ కొమరి గెల్చుకొని అందరి మన్ననలు పొందారు.

తానా డాలస్ RVP సతీష్ కొమ్మన, తానా జాతీయ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ, తానా కౌన్సిలర్ ఎట్ లార్జ్ లోకేష్ నాయుడు, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు, తానా బోర్డ్ ఆఫ్ డైరక్టర్ మురళి వెన్నం క్రీడలు మానసిక వికాసానికి తోడ్పడతాయని, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేసి, విజేతలను అభినందించారు.

తానా డాలస్ వివిధ కమిటీ సభ్యులు లెనిన్ వీర, చినసత్యం వీర్నపు, ప్రమోద్ నూతేటి, సుధీర్ చింతమనేని, చంద్రారెడ్డి పోలీస్, పరమేష్ దేవినేని, దిలీప్ చంద్ర, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తానా DFW స్పోర్ట్స్ సమన్వయకర్త వెంకట్ బొమ్మ స్వచ్ఛంద కార్యకర్తలు, గ్రౌండ్ ఇచ్చిన సిటీ ఆఫ్ ప్లేనో, కుల్జీత్ సింగ్, అంపైర్లు, TV9, TV5 మీడియావారికి, స్పాన్సర్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# TANA AG FinTax Cricket Cup-2022

## CLEVELAND

*1,363 total runs…*
*101 wickets… 1x50's…*
*2–5 wicket haul!!!*



| | | | |
|---|---|---|---|
| 85 Players | 1,091 Balls | 1,363 Runs Scored | 101 Wickets |
| 50 Fours | 102 Sixers | 133 Wides | 4 No balls |
| 17 25s | 1 50s | 2 4 Ws | 2 5 Ws |
| 78 Catches | 15 Runouts | 1 Maidens | 24 Ducks |

TANA'S AG FinTax Cricket Cup-2022 event in Cleveland was a HUGE success. A grand kick-off event to start the tournament in TANA Ohio Valley Region.

We would like to appreciate Saleem Shaik garu for coordinating with teams, grounds and making this event a successful one! We also would like to thank your team – Ravi, Kishore, Madhu and other's for helping to set up the event and conduct the event.

A huge thank you to our TANA Ohio Valley Region Representative Ravi Chandra Vadlamudi, TANA Sports & Games Committee Saleem Shaik for coming forward and help to bring our TANA'S AG FinTax Cricket Cup-2022 in their region and set up a strong standard in TANA Ohio Valley Region.

Thank you to all TANA leadership - Anjaiah Chowdary Lavu, Ashok Babu Kolla, Ravi Samineni, Srini Yalavarthi, Saleem Sheik, Venu Chava and all local TANA leadership for supporting our TANA'S AG FinTax Cricket Cup.



*Congratulations to ICC on Winning the Final and cash award!!*

*Congratulations to Kent Black Panthers on winning the runner-up trophy and cash award.*

*Congratulations to the MVP of the tournament– Pratyush (ICC)*

*Congratulations to Best batsmen of the tournament– Tejasai Bolem (Kent Black Panthers)*

*Congratulations to Best bowler of the tournament – Pratyush (ICC)*



We would like to thank Ravi Chandra Vadlamudi and his team- Saleem Sheik, Naresh Boddu, Durga Chettibhaktuni, Sandeep, Sarat Kommineni, Rama Rao Pangulri and Naveen Mandepudi for spending countless hours and efforts for planning and conducting this event in a smooth way where each and every player was able to enjoy and compete at high level.

A huge thank you to all of our sponsors for supporting our TANA'S AG FinTax Cricket Cup-2022!!







# TANA AG FinTax Cricket Cup-2022

## CHARLOTTE

*3,654 total runs…*
*158 wickets…*
*1X100's… 14x50's…*
*1–4 wicket haul…*
*12 Teams!!!*

| | | | |
|---|---|---|---|
| 163 Players | 2,233 Balls | 3,654 Runs Scored | 158 Wickets |
| 364 Fours | 208 Sixers | 197 Wides | 31 No balls |
| 40 25s | 14 50s | 1 4 Ws | 0 5 Ws |
| 112 Catches | 8 Runouts | 0 Maidens | 19 Ducks |

TANA Championship Cricket-2022 curtain raiser event in Charlotte was a HUGE success. A grand kick-off for our national level cricket tournament.

A huge kudo's to our TANA Appalachian Region Representative Nagamalleswara Panchumarthi and his team to come forward and launch our TANA Championship Cricket Tournament in their region and setup a strong standard on our tournament.

Thank you to all TANA leadership - Anjaiah Chowdary Lavu garu, Venkata Yarlagadda garu, Srinivas Chand Gorrepati garu, Purusothama Chowdary Gude garu, Ravi Samineni garu, Tagore Mallineni garu, Srini Yalavarthi garu, Venu Chava garu, Siva Chava garu, Rajesh Yarlagadda garu, Vinodh Katragunta garu and all local TANA leadership for attending and supporting this event.

We would like to thank Nagamalleswara



*Congratulations to Bindaaz Boys team on Winning the Tournament Cup and $1500 cash award.*

*We really appreciate the winning team (Bindaaz boys) for coming forward and donating $500 from their winning prize money to TANA Foundation.*

*Congratulations to Phoenix CC team on winning the runner-up trophy and $750 cash award.*

*Congratulations to the MVP of the tournament–*
*Sagar Melam (Bindaaz boys)*

*Congratulations to Best batsmen of the tournament–*
*Harsha Reddy (Bindaaz boys) (1ST Centurion of the tournament)*

*Congratulations to Best bowler of the tournament–*
*Hemanth Lankireddy (Phoenix CC)*






















Panchumarthi and his team- Venky Adusumilli, Ashvin Yadlapalli, Sreedhar Pelluru and Lakshmipathy Julapalli for spending countless amount of time and efforts for planning and conducting this event in proper smooth way where, every player was able to enjoy and compete at high level. We also would like to thank all the volunteers for supporting on organizing this event- Sudheer Bollam,











Srinath Ginjupalli, Sai Kilaru, Pranay Reddy Mainampati, Ravi Bojja, Yashwanth Bagam, Satish Nagabhai-rava and Bala Nallapaneni.

A huge thank you to all the event sponsors- SONA Reality, Pulivarthi Group, Triveni Supermarket, Ishvan Agency and Srinivas Chand Gorrepati. Thank you all for believing the team and supporting this event.



*Link to see all the match results, players, stats*
https://www.cricclubs.com/TANACricketChampionship2022




# మనసులోని కుంచె

శీలా వీర్రాజు

"అయితే రాలేరన్నమాట?"

కోపము, ఓటమితో సడలిపోతున్న పట్టుదల వెనుక దిగులు, కట్టిపడేయలేని అసహాయతలోని చిరాకు, చిరునవ్వు విరిగిపోయిన పెదాల బిగింపులో జారిపోనీయక అణచిపడుతున్న ఆత్మాభిమానమూ, ఇంకా ముఖంలో ఎరుపు, చూపుల్లో తీక్షణతా, మాటల్లో పదునూ...

ఇంత పెద్ద కల్లోలాన్ని చూసి జడిసిపోయాడు మనోహర్రావు. సన్నని ఉల్లిపొర కాగితంలాంటి అతని మనసు అల్లల్లాడిపోయింది. కంటి రెప్పల్లో దిగులు రెపరెపలాడింది. జాలిగా, బాధగా, భయంగా తనలోకి తనే చూసుకొంటూ, "బుధవారం సాయంకాలం కాస్త పని ఉంది. మర్నాడు వస్తాలెండి," అన్నాడు.

"మర్నాడెందుకూ, మర్నాడు నాకు ఇంకేం పనులూ ఉండవనుకొన్నారా? మీ గురించి చూస్తూ ఉండడం కన్న నాకు మరో పనేమీ లేదని ఎందుకను కొంటారూ?"

అర్థం కాని అయోమయంతోను, పెద్ద తప్పు చేసి దిక్కుతోచక నిలబడినప్పటి అసహాయతతోను మనసును కళ్లల్లో నిలుపుకొని దీనంగా నిలబడి పోయాడు. అలా నిలుచుని... నిలుచుని...

"మరీ అంత అవసరమైన పనైతే చెప్పండి. వస్తాను. నా పనంటారా, ఎప్పుడూ ఉండేదే," అన్నాడు. అలా అన్నప్పుడు కంఠం పొడుగ్గా సాగ దీశాడు. సన్నగా చిరునవ్వును ఆ చుట్టూ బోర్డరుగా గీశాడు. తనలోంచి చూపుల్ని తీసేసుకొని ఎదుటి ముఖంలో నిలిపాడు. అసలు ఆ మాట అనడానికి ముందు కంఠం సవరించుకొన్నాడు. పెదాల్ని నాలుకతో తడుపుకొన్నాడు. అరిచేత్తో ముఖాన్ని తుడుచుకొన్నాడు.

కొద్దిసేపు ఆమె ఆ ఉల్లిపొర కాగితపు రెపరెపల్ని ఆలకిస్తూ ఉండిపోయింది.

"నా గురించి మీ పనులు మానుకోనక్కరలేదు లెండి. ఆరోజు నా పుట్టినరోజు కదా అని పిలిచాను. తీరిక లేకపోతే సరే, బలవంతం చెయ్యను," అంది.

"పుట్టినరోజా!" అన్నాడు ఆశ్చర్యపోతూ.

అవునన్నట్టు తలూపింది.

అతని ఉత్సాహం మీద గిలిగింతలు పెట్టి చిరునవ్వుల్ని చిందించాల్సిన ఆ మాట అతని ఆత్మాభిమానం మీద ముల్లులాగ గుచ్చుకొంది.

ఆ విషయం ముందే ఎందుకు చెప్పకూడదూ? చెప్తే రాననలేడే తను. ఆ విషయం తెలిసి కూడా మరెందుకలా చేసింది? ఆమె గురించే తను వస్తున్న విషయం తెలుస్తూ ఉండగా, మళ్లీ దాన్ని ప్రత్యేకించి బయటపెట్టడంలో ఆమె ఉద్దేశం ఏమిటి? ఆమెను గురించే తను తన అభిప్రాయాన్ని మార్చుకొన్నాడనీ, ఆమె ఆకర్షణ అంత బలీయమైనదనీ, ఆమె మీద తనకి అభిమానం ఉన్నదనీ బట్టబయలు చేస్తే ఆమెకు ఒరిగేదేమిటి? ఎందుకా నిర్లక్ష్యం?

ఆమె మీద చిరుకోపం, కాస్తంత ఉక్రోషం కూడా వచ్చాయి.



*శీలా వీర్రాజు వంటి బహుముఖ ప్రజ్ఞావంతులు సాహిత్యరంగంలో అరుదుగా ఉంటారు. కథలు రాసారు. మైనా నవలకి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కవిత్వం రాసారు. కవిత్వంలో కథలు రాసారు. దీర్ఘకావ్యాలూ రాసారు. వ్యాసాలు రాసారు. ఇవన్నీకాక అంట్యాకుల పైడిరాజుగారి శిష్యరికంలో పరిణతి చెందిన చిత్రకారుడిగా ఎదిగారు. 1960-2000 మధ్యకాలంలో వందల పుస్తకాలకు ముఖచిత్రాలు వేసారు. ఇప్పుడు వీరి చిత్రాలన్నీ రాజమండ్రి దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శనకు ఉన్నాయి. వీరి శ్రీమతి శీలా సుభద్రాదేవి కవి, రచయిత. 70కు పైగా కథలు రాసిన వీర్రాజుగారి కథల్లో వారి ప్రవృత్తితో ముడిపడి ఇతివృత్తంతో కూడిన కథ ఇది. 1939 ఏప్రిల్ 22న రాజమండ్రిలో జన్మించి 2022 జూన్ 1న హైదరాబాదులో మరణించిన వారికి నివాళిగా ఈ కథ.*

అతని ముఖంలోకి చూస్తూ కూర్చున్న స్వచ్ఛిత మెల్లగా కదిలి, "పోనీలెండి, వీలుకాకపోతే మీరు మాత్రం ఏం చెయ్యగలరు. ఈ మాత్రానికి అంతగా ఆలోచించాల్సిన అవసరం దేనికి," అంది.

ఈసారి అతనికి నిజంగానే, 'నేను రాలేను,' అని అరవాలనిపించింది. నాలుగైదుసార్లు ఆ మాటని నోట్లో అనుకొని కూడా, ఆమె ముఖంలోకి చూసి, తనవైపే సూటిగా చూస్తోన్న ఆమె చూపులకి, ఆ చూపుల్తో తన మీద కుమ్మరించిన వెలుగు రేఖలకి తనలోని బలహీనత తనకే కనిపించి సిగ్గుపడి తల వాల్చేసుకొన్నాడు.

"సరే, వస్తాలెండి," అని చెప్పి, దిద్దుతున్న ప్రాక్టికల్ నోటు పుస్తకాల్ని అలమార్లో పెట్టేసి, వెళు తున్నట్టు ఆమెకు సంజ్ఞతోటే చెప్పి కదలబోయాడు.

ఉత్తరం రాసుకొంటున్నదల్లా మధ్యలోనే ఆపి, "వెళ్తున్నారా... నాక్కూడా అటువైపే కాస్త పనుంది. వెళ్దామా, వద్దా అని ఆలోచిస్తున్నాను," అంది.

అదిగో! మళ్లీ అలాగే మాట్లాడుతోంది. నేనూ వస్తానని ఎందుకనదూ, తనచేత రండి అని పిలిపించుకోవాలనా?


అతనికి కోపము, అభిమానము కలిగి, పట్టుదల పెరిగి మౌనంగా ఉండిపోయాడు.

రెండు నిమిషాలు అలాగే ఊరుకొని, చూడ కూడదనుకొంటూనే ఆమె ముఖంలోకి చూసి, అలా చూస్తూనే,

"వేగంగా తెమలండి మరి. ఇప్పటికే ఆలస్యమై పోయింది. ఈ కెమిస్ట్రీ స్టాఫ్‌లో మిగిలింది మనిద్దరమే. అంతా అరగంట క్రితమే వెళ్లిపోయారు," అన్నాడు.

ఆమె కొద్దిసేపు తటపటాయించి, "సరేలెండి, మీరు వెళ్లండి. తర్వాత వస్తాను," అంది.

ఆ మాట ఆమె చెప్పడం పూర్తికాకుండానే అతను గది బయటికి వచ్చేశాడు. దారిలో రోజూ చూసే పూలకుండీల వేపన్నా చూడకుండా, మెట్ల దగ్గర ఆర్చి మీదకు పాకించిన మాలతీలతలో



నిష్కల్మషంగా నవ్వే తెల్లటి పూగుత్తుల్ని కనీసం నిర్లక్ష్యపు చూపుల్తోనన్నా పరామర్శించకుండా, రసదృష్టినీ, చిరునవ్వునీ దాచేసుకొని, కోపాన్నీ, అసహనాన్నీ ముఖం మీద అద్దుకొని గబగబా, రోజు కన్నా వేగంగా సైకిలు తొక్కుకొంటూ వెళ్లిపోయాడు.

రాత్రి చాలాసేపు నిద్రపట్టలేదు. ఇంతకాలంగా తను ప్రతిష్ఠించుకొన్న రూపం ఎండకు ఎండి, వర్షానికి తడిసి పెచ్చులు ఊడొచ్చేస్తోంది. ఇంకొద్ది రోజుల్లో అక్కడ ఏమీ మిగలదు. మనసు నిండా అదే బాధ. అర్థంలేని ప్రతి విషయానికీ ఎన్నో అర్థాల్ని చెప్పుకొని, తెలివితక్కువగా కోరికల్ని పెంచుకొని, ఇప్పుడిలా భంగపడుతున్నందుకు తనమీద తనకే జాలి కలిగింది. ఆలోచిస్తున్నకొద్దీ ప్రతి చిన్న విషయమూ ఆమె మీద కోపానికి సమిధ అయ్యింది. గుప్పున కోపం రగిలి, కొద్దిసేపు ఎర్రగా మండి, మంచితనపు చల్లగాలిలో కరిగిపోతోంది. అలా కరగకుండా ఉన్న సందర్భంలో అతను అనుకొన్నాడు-

ఆమె అంత నిర్లక్ష్యంగా ఉంటున్నప్పుడు తనెందుకు నిర్లక్ష్యంగా ప్రవర్తించకూడదూ? ఆమె పుట్టినరోజునాడు వట్టి చేతుల్తోనే వెళ్లాలి. ఏ బహుమతి తీసుకెళ్లకూడదు. ఆమె చూపించని ప్రత్యేకత తనెందుకు చూపించాలి? చూపించ గూడదు. అంతే, అలానే చెయ్యాలి.

మర్నాడు మంగళవారం- కాలేజీ లేదు. ముసల్మానుల పండుగ. బుధవారం నాడు ఆమె శెలవు పెట్టింది. అతను మాత్రం వెళ్లాడు. ఉదయం, మధ్యాహ్నం ప్రాక్టికల్ క్లాసులున్నాయి. వాళ్లిద్దరూ అక్కడ కెమిస్ట్రీ డిమాన్‌స్ట్రేటర్లే. ఆమెకన్నా అతను రెండేళ్లు సీనియర్. అక్కడ డిమాన్‌స్ట్రేటర్‌గా పని చేస్తూ, ఎమ్మెస్సీకి కట్టాలని అతని ప్రయత్నం.

సాయంకాలం కాలేజి విడిచిపెట్టగానే తిన్నగా ఇంటికి వచ్చేశాడు. నాలుగున్నరే అయ్యింది. బాగా ఆలస్యంగా వెళ్లొచ్చులే అనుకొన్నాడు. ఆరింటిదాకా ఇంట్లోనే కూర్చుని అప్పుడు మెల్లగా కదిలాడు.

ఆమె ఇల్లు మైలు దూరం కూడా ఉండదేమో. రిక్షా అయితే వేగంగా వెళ్లిపోతుంది. నడిచి అయితేనే మంచిది. బాగా ఎదురుచూడనిచ్చి అప్పుడు వెళ్తే సరి. తనను ఇంతగా ఏడిపించింది కదా, ఆమెను తనెందుకు ఏడిపించకూడదు? అనుకొన్నాడు.

అడుగుల్లో అడుగులు వేసుకొంటూ తీరు బాటుగా నడుస్తూ బయలుదేరాడు. బయలుదేరాడే కాని మనసంతా అదోలా ఉంది. ఏ బహుమతి తీసుకెళ్లకపోవడం బాగున్నట్టు అనిపించలేదు. అది తన నిర్లక్ష్యంగా భావించకుండా పిసినిగొట్టుతనం గానో, బీదతనంగానో ఆమె భావిస్తేనో... అన్న ఆలోచన వచ్చింది. భావిస్తే తనకి నష్టమేమిటి అని సమర్థించుకొన్నాడు. తెలిసి తెలిసి మరోసారి భంగ పడడం తెలివితక్కువతనమనిపించింది. అనిపించినా ధైర్యంగా అనుకోలేకపోతున్నాడు. సందేహంగా అటూ ఇటూ ఊగులాడుతూనే చాలా దూరం వచ్చేశాడు.

ఇల్లు దగ్గరకొచ్చేసింది. అట్టే దూరం లేదు, మరో రెండు ఫర్లాంగులే ఉంటుంది. సందు తిరిగితే వీధి వచ్చేసినట్టే.

గుప్పున ఫలసంపంగి వాసన కొట్టి ముక్కు పుటాల్ని ఊపేసింది. పక్కకు తిరిగి చూస్తే పూలమ్ము కొనే కుర్రాడు ఓ ఇంటి ముందు బేరం చూసుకొంటున్నాడు.

పూలవాడిని చూసిన తర్వాత అంతవరకూ ఊగులాడుతోన్న అతని మనసు ఓ పక్కకి ఒరిగి పోయింది. ఆ పూలంటే స్వచ్ఛితకు ఇష్టం. ఎన్నిసార్లు చెప్పిందో వాటి గురించి! క్లాసులో అమరావతి అనే ఓ అమ్మాయి పెట్టుకొస్తుండేది. ప్రాక్టికల్ క్లాసులో అంత ఘాటైన ఏసిడ్‌ల మధ్య, హైడ్రోజన్ క్లోరైడ్, హైడ్రోజన్ సల్ఫైడుల వంటి కుళ్లు వాసనల మధ్య తన ఉనికిని నలుగురికి చాటుకొంటూ పరిమళా లను వెదజల్లేది. ఆ అమ్మాయి ఇంట్లో చెట్టు ఉంది కాబోలు తరచు పెట్టుకొస్తుండేది. అది చూసినప్పు డల్లా స్వచ్ఛిత ఆ పూలను గూర్చీ, అవంటే తనకున్న ఇష్టాన్ని గూర్చీ, చిన్నప్పుడు ఆ చెట్టు ఉన్న ఇంట్లో

అద్దెకున్నప్పటి అనుభవాలు, వాటికై తగాదాలు- ఏదో ఒక ప్రస్తావన లేకుండా ఉండేది కాదు.

స్వచ్ఛితకు పుట్టినరోజు కానుకగా ఆ పూలను ఇద్దామనుకొన్నాడు మనోహర్రావు. పూలవాడు బేరం చూసుకొని వచ్చేవరకు రోడ్డు పక్కన సిగరెట్టు కాల్చు కొంటూ నిలుచున్నాడు. వాడి దగ్గర గులాబీలు, చేమంతులు, ధవనం కూడా ఉన్నాయి. ఫల సంపంగి ఎన్నో లేవు. ఉన్న పదీ ఖరీదు చేసి తీసు కొన్నాడు. తనకని విడిగా రెండు జేబులో వేసుకొని మిగతా ఎనిమిది జాగ్రత్తగా జేబురుమాలులో చుట్టుకొని బయలుదేరాడు.

అతను వెళ్లేసరికి స్వచ్ఛిత ఇంట్లో ఎక్కడో ఉంది. వాళ్ల చెల్లెలు వెళ్లి పిలుచుకొచ్చింది. ఆ ఇంట్లో పుట్టినరోజు ఆర్భాటం ఏమీ కనిపించలేదు అతనికి. స్నేహితురాళ్లు... హడావుడి... ఇవన్నీ ఊహించుకొన్న అతనికి అదేమీ కనిపించలేదు.

''ఎవరూ రాలేదా?'' అన్నాడు అతను కూర్చుంటూ.

''రాకపోవడమేమిటి. ఎప్పుడో వచ్చి వెళ్లి పోయారు. మీకయితే ఇప్పుడే తెల్లారింది కానీ...''

ఆ మాటల వెనుక ఉన్నది కోపమేనా, రుద్ధ కంఠం కూడానా అని ఆలోచిస్తున్నాడు అతను.

"ఉండండి, ఇప్పుడే వస్తాను," అని లోపలికి వెళ్లి ప్లేటుతో కొన్ని స్వీట్లు, సాల్టు బిస్కెట్లు పట్టుకొచ్చింది.

"అవలా పెట్టండి. తింటానుగానీ, ఇవిగో మీకు ఇష్టమైన పూలు ముందు ఇవి తీసుకోండి," జేబు రుమాలు విప్పి ఆమె ముందు ఉంచాడు.

జేబురుమాలుతో పాటు వాటిని తీసుకొని పక్కన పెట్టేసి, "కాలేజీ విశేషాలు ఏమిటి చెప్పండి. ఇవ్వాళ రెండు క్లాసులూ మీరొక్కరూ చూసుకోవాల్సి వచ్చింది కాబోలు. లెక్చరర్ ఏమన్నా విసుక్కు న్నాడా?'' అంది.

పువ్వుల చుట్టూరా అతని మనసు తిరుగు తూండడం వల్ల కాబోలు ఆమె ఏమడిగిందో సరిగా తెలీక, 'ఏమిటి?' అని మరోసారి అడిగించుకోవాల్సి వచ్చింది. అడిగించుకొని, సమాధానం చెప్పి మళ్లీ పరధ్యానంలో పడిపోయాడు.

''ముందవి తీసుకోండి,'' అని మరోసారి జ్ఞాపకం చేస్తే మెల్లగా తీసుకొంటున్నాడు.

తింటున్నవాడల్లా ఒకసారి ఆగి, ''ఇంతసేపూ చూసి చూసి చివరికి రానని అనుకొన్నారేమిటి?'' అన్నాడు.

ఆమె వెంటనే, ''అబ్బే, అలా అనుకోలేదు లెండి,'' అంది.

వెనువెంటనే ఆమె అలా అనేసరికి అతను ఏమీ మాట్లాడలేకపోయాడు.

''రారని అనుకోలేదులెండి. వస్తారనే అను కొన్నాను. ఆడాళ్ల ఆలస్యానికి కారణం ఒకటే. మగాళ్ల ఆలస్యానికైతే చెప్పుకోలేనన్ని కారణాలు. ఏమం టారు?''

అతను ఏమీ అనలేదు. ఏమనుకోవాలో కూడా ఆలోచించడంలేదు. ఇంత స్వాతిశయం ఏమిటీ ఈమెకు? అన్నదే అతని ఆలోచన. 'అంటే తను రాకుండా ఉండలేడనా ఈమె అభిప్రాయం?'

''ఏమిటీ? మరీ పరధ్యానంగా, అదోలా ఉన్నారు. ఏ కుర్రాళ్లతోనన్నా గొడవ పడ్డారేమిటి? ఆ సెకండియర్ బేచ్ మరీ అల్లరి బేచ్.''

తన మనోభావాల్ని ఆమె చదివేస్తున్నట్టు తోచి, "అబ్బే... అలాంటిదేం లేదు," అన్నాడు చిన్నగా నవ్వి. గబగబా ప్లేటు ఖాళీచేసి, మధ్యలో స్వీటు తయారు చెయ్యడం మీద రెండుమూడు విట్లు విసిరి, ఆమె కన్నా ముందుగా తనే నవ్వి చేతులు కడుక్కొన్నాడు. చేతులు తుడుచుకొందామని జేబురుమాలు కోసం జేబులో వెతికితే కనిపించలేదు. పూలతో టేబిలు మీద ఉందది.

అదామె గ్రహించి పువ్వుల్ని టేబిలు మీద పడేసి రుమాలు తీసి ఇచ్చింది. ఆ తియ్యడంలో మూడు పువ్వులు కిందపడిపోయాయి. వాటిని తీద్దామని వంగి, అందకపోతే అలాగే వదిలేసి, లేచి సరిగ్గా

కూర్చుని, "ఇంకాస్త ముందు వచ్చుంటే బావుండేది. అన్నయ్య అడగనే అడిగాడు. ఇప్పటివరకూ చూసి చూసి, బజారుకు వెళ్లాల్సిన పనుందని, మీరు వచ్చే ముందు అలా వెళ్లాడు," అంది.

అతను కుర్చీలో వెనక్కు జారబడినవాడల్లా లేచి నిటారుగా కూర్చుని అన్నాడు-

"తొందరగానే వద్దామనుకొన్నాను. ఇదిగో, ఈ పూల గురించి వెళ్లేసరికి ఆలస్యమై పోయింది. మీకు ఇవంటే ఇష్టం కదాని వెళ్లి పట్టుకొచ్చాను. ఆమధ్య ఓ మిత్రుడి ఇంటికి వెళ్లినప్పుడు వాళ్లింట్లో చూశా లెండి. వెళ్లి అడిగితే ఇంటి ఓనరు కోప్పడతాడనీ, ఆయన అరుగుమీదే తిష్టేసుకూర్చున్నాడనీ, వీలుం డదనీ అన్నాడు. కాదు కూడదని బతిమాలితే ఇంటాయన లోపలికి వెళ్లిపోయేవరకూ ఓపిక పట్ట మన్నాడు. ఎంతకీ కదిలితేనా! ఉదయం వచ్చిన న్యూస్‌పేపరు సాయంకాలానికి పాతబడిపోదూ? అలాంటి పాతపేపర్ని సాగదీసి మరీ చదువుతూ కూర్చున్నాడు. సరిగ్గా ఆయన గురించి గంటసేపు గోళ్లు గిల్లుకొంటూ కూర్చోవలసి వచ్చింది..."

ఆమె అకస్మాత్తుగా లేచి నుంచుని, "అన్నట్టు! మాటల్లో పడి కాఫీ ఇవ్వడమే మర్చిపోయాను చూశారా! ఉండండి. ఇప్పుడే పట్టుకొస్తాను," అంటూ గబగబా లోపలికి వెళ్లింది.


బాధపడ్డట్టు అతను ముఖం మాడ్చుకొన్నాడు.

అయిదు నిమిషాల్లో ఆమె కాఫీ తెచ్చి ఇచ్చింది.

కప్పు ఖాళీ చేసి కూర్చున్నాడు. అట్టే మాట్లాడా లనిపించలేదు. ముభావంగానే ఉండిపోయాడు. చాలాసేపు అలానే కూర్చుని వెళ్లిపోదామని లేవబోతే, "కూర్చోండి, అన్నయ్య వచ్చేస్తాడు. మరో పావు గంటలో రానే వస్తాడు కదా. ఏకంగా కలుసుకొనే వెళ్లిపోవచ్చు," అంది.

మనోహర్రావు తండ్రి, స్వచ్ఛిత అన్నయ్యకు హైస్కూల్లో గురువుగారు. అదీ పరిచయం.

మనోహర్రావు ఇబ్బందిగా కూర్చున్నాడు. ఏం చెయ్యడానికీ, తోచక ఎడమచెయ్యి అరచేతిని కుడి చేత్తో మృదువుగా రాసుకొంటూ, మధ్యమధ్య అరచేతి లోకి చూసుకొంటూ, నోటితో ఊదుకొంటూ, అప్పుడప్పుడు జాడించి ఉబ్బించి, గాలిలో ఆడించి, ఉండుండి ముక్కుపుటాల్ని ఎగరేసి, కళ్లు చిట్లించి, నిశ్వాసంతో శబ్దాన్ని నింపి ఆమె చూపులకి ఎక్కడా



అందనివ్వక దాచేస్తూ ఉండగా చటుక్కున ఆమె చూసి దొంగను పట్టుకున్నంత ఉత్సాహంతో, “అదేమిటి?” అంది.

“అబ్బే, ఏం లేదు,” అన్నాడు వేళ్లు ముడుచుకొంటూ.

“లేకపోవడమేమిటి, ఏదో ఉంది,” అంది.

తలెత్తకుండానే అరచేతిలో చూసుకొంటూ చెప్పాడు అతను.

“సంపంగిపూలు కోస్తున్నప్పుడు పక్కనే ఉన్న గులాబీమొక్క ముళ్లు గుచ్చుకొన్నాయిలెండి. ఇటికలు మూడింటిని ఒకదానిమీద ఒకటి పేర్చి వాటి పైకెక్కి పైన ఉన్న ఓ పువ్వుని అందుకోబోయాను. కోసేసిన తర్వాత బేలన్సు తప్పిపోయింది. ఇటికలు కదిలిపోయాయి. జారిపోయాను. పక్కనే గులాబీమొక్క ఉంటే దానిమీద అరచెయ్యి ఆనింది. ముళ్లు గుచ్చుకొన్నాయి. చిన్నముళ్లయినా, బలంగా చెయ్యి ఆనిందేమో రక్తం వచ్చింది.”

“ఏం రాశారు మరి?”

“టించర్ వేసి కడిగేశాను. జ్ఞాపకం వచ్చినప్పుడల్లా నొప్పి అనిపిస్తోంది అంతే. మరేం లేదు.”


“రాత్రి పడుకొనే ముందు మరోసారి రాయండి. పొద్దుటికి అదే తగ్గిపోతుంది.”

ఈ బోడి సలహా ఎవడిక్కావాలి... ఒక్క మాట తన గురించి ఇంత కష్టపడినందుకు గుర్తింపుగా ఒకే మాట... ఎంత చిన్నదైనా చాలు... అనదేం? ఎంత నిర్లక్ష్యం!

అతను ఉక్రోషం పట్టలేకపోయాడు. బురద చిమ్మినట్టు ముఖం మీదకు కోపం చిమ్మి ఎర్రబడిపోయింది. అతనికి ఎంత కోపం వచ్చిందంటే, మంచి నీళ్లు కావాలని చెప్పి, తేవడానికని ఆమె లోపలకు వెళ్లగానే చెప్పాచెయ్యకుండా అక్కడ్నుంచి పారిపోయి వచ్చేద్దామన్నంత కోపం వచ్చింది.

ఆ ఉద్దేశంతోనే, “మంచినీళ్లు కావాలి,” అన్నాడు.

చెల్లెల్ని కేకేసి పట్టుకు రమ్మంది. ఆ అమ్మాయి తెచ్చిన తర్వాత ఇక తాగక తప్పలేదు అతనికి. విచిత్రం! అతనికి ఇప్పుడు నిజంగానే దాహం వేసి, ఆ గ్లాసుడు నీళ్లు గడగడా తాగేశాడు. రెండు నిమిషాలు మౌనంగా కూర్చుని మెల్లగా తనను తానే సమాధానపరచుకొన్నాడు. రుమాలుతో ముఖం మీద



చెమటను తుడుచుకొంటూ దానితోపాటే కోపాన్నీ తుడిచేసుకొన్నాడు. తన కంఠం తనకే లొంగే స్థితిలో లేదేమోనన్న భయంతో పొడిపొడిగా అయిదారుసార్లు దగ్గి దాన్ని సరిచేసుకొన్నాడు. ఆ తర్వాత-

"ఇందాక లక్కీగా ఓ ఏక్సిడెంట్ తప్పిపోయింది. పొద్దున్న లేచిన వేళావిశేషం. వెంట్రుక వాసిలో ప్రమాదం తొలగిపోయింది. సంపంగిపూలు పట్టుకు రావడానికి సైకిల్ మీద వెళ్లి వస్తున్నప్పుడు కూరగాయల మార్కెట్ టర్నింగ్‌లో సడన్‌గా ఓ లారీ వచ్చేసింది. తప్పించడానికి కూడా వ్యవధి లేదు. ఏం చెయ్యాలో తోచక రెండు బ్రేకులూ వేసేశాను. సరిగ్గా సైకిలు ముందు చక్రాన్ని రాసుకొంటూ పోయింది లారీ. నిజంగా పునర్జన్మ ఎత్తినట్టే."

"ఈ లారీ వాళ్లది మరీ రేష్ డ్రైవింగ్ లెండి. వెనకా ముందూ చూసుకోనైనా చూసుకోరు. చిత్తుగా తాగి ఉంటారేమో. వాళ్లకు పట్టపగ్గాలుండవు. అందులోనూ ఈ ఊళ్లో మరీ దారుణం. తరచుగా వారానికి ఒక ఏక్సిడెంటన్నా జరుగుతూనే ఉంటుంది. మొన్నటికి మొన్న కాలేజీ రోడ్డు మీద చూడండి. పుల్లలేసుకొస్తున్న ఎడ్లబండిని ఢీకొట్టి ఆపకుండా పోబోలేదూ! మన కుర్రాళ్లు నంబరు నోట్ చేసుకోబట్టి గాని లేకపోతే వాడు దొరికేవాడేనా! ఈ ఊరికి కంకర క్వారీలొకటి. ఇరవై నాలుగ్గంటలూ ఒకటే ట్రాఫిక్. వీటికి తోడు పోలీసువాళ్లు కూడా అలాటివాళ్లే తగలడ్డారు. ఇలా పట్టుకొని, అలా వాళ్ల మామూళ్లు వాళ్లు తీసుకొని వదిలేస్తుంటారు..."

మనోహర్రావులో సహనం సన్నగిల్లిపోయింది. ఉక్రోషం పట్టలేకపోయాడు. చివాల్న లేచిపోయి, "నాకు చాలా ఆలస్యమయ్యింది. నేను వెళ్లాలి," అంటూ ఆమె సమాధానమన్నా వినకుండా గబగబా వీధిలోకి వచ్చేశాడు.

ఆమె క్షణంపాటు తెల్లబోయి, ఆ తర్వాత తెప్పరిల్లి, ఆ వెనకే వరండాలోకొచ్చి, "సరేలెండి, అన్నయ్యతో చెప్తాను ఇంతసేపూ కూర్చుని వెళ్లారని. వీలు చూసుకొని మరోసారి ఎప్పుడన్నా రండి," అంది.



ఆమె మాటలు వినిపించనట్టు అతను వెనక్కు తిరగనైనా తిరగకుండా గబగబా వెళ్లిపోయాడు. ఆ వెళ్తున్న అతన్ని కొద్దిసేపు అరుగుమీద నుంచుని చూసి, తలుపులు వేసుకొని లోపలకు వెళ్లిపోయింది.

గబగబా వెళ్లిపోతున్న మనోహర్రావు చటుక్కున ఆగిపోయాడు.

అతని మనసులో ఓ ఆలోచన అప్పుడే విచ్చుకొంది.

పెద్దపెద్ద అంగల్తో వెనక్కి తిరిగివచ్చాడు. మెల్లగా మెట్లెక్కి కిటికీ ముందు నుంచున్నాడు. గదిలో స్వచ్ఛిత-

మోకాళ్ల మీద వంగి టేబిలు కింద పడిపోయిన మూడు సంపంగి పూలనూ ఏరుకొని జాగ్రత్తగా, సుతారంగా చీరకొంగుతో వాటికి అంటుకొన్న మట్టిని తుడిచి, లేచి నుంచుని, సంపంగి పూలన్నిటినీ దోసిట్లోకి తీసుకొని చాలాసేపు వాటినే చూస్తూ ఉండిపోయి, ఆ తర్వాత పారవశ్యంతో మెల్లగా జార్చిన కనురెప్పల మీద అద్దుకొని కొద్దిసేపు ఆ చల్లదనాన్నీ, పరిమళాన్నీ ఆస్వాదిస్తూ ఉండిపోయింది.

*1968*




'రీజన్' జీవితాన్ని నడపాలి అంటాం. కానీ, మనల్ని పాలించే శక్తులు వున్నాయి. ఎక్కడో, అంతరాంతర నిగూఢ ప్రాంతాల్లో ఉన్నాయి. మన స్వభావం దానికి ఎదురుతిరిగినప్పుడు తర్కం ఏమాత్రం సహాయం చెయ్యదు.

వర్షం కురుస్తున్న ఆ పొద్దుటిపూట చలంగారు రాసిన వాక్యాలు మళ్లీ మళ్లీ చదువుతున్నాను. గజిబిజి మనసుతో మనం ఉన్నప్పుడు ఏం చదివినా ఎక్కదు. ఆ క్షణంలో నా పరిస్థితి అదే.

ఆగిన అంబాసిడర్ కారులోంచి పరిగెట్టుకుంటా మా గుమ్మం లోపలికొస్తున్న ప్రొడక్షన్ మేనేజర్ జగ్గారావు, "పొద్దుటే పట్టుకుందేంటీ వర్షం," అంటూ తలమీది చినుకుల్ని దులుపుకుంటున్నాడు.

మా ఆవిడిచ్చిన టీ నాతోపాటు తాగుతా, "మీ పాపింకా లేవలేదామ్మా?" అన్నాడు.

"పొద్దుటే లేచిపోద్దండి. ఇవ్వాళ వర్షంగదాండీ," అతనడిగిందానికి అలా చెప్పింది తను.

"నిజమేలేండి. పెద్దోళ్లం మనమే లేవలేక పోతున్నాం ఈ ముసురుకి," అంటా నా సైడు తిరిగి, "ఒక పనుండొచ్చేను," అన్నాడు.

"వర్షంలో వచ్చేవంటే ఏదో మేటర్‌తోనే దిగావను కున్నాను... చెప్పు?" అన్నాను.

"కామినేని ప్రసాద్‌గారిది మా ఊరే పెద్ద ముత్తేవి... ఇంతకుముందాయన ఇంటింటి కథ అని ఒక సినిమా తీసేరు. ప్రొడక్షన్ మేనేజర్‌గా నా ఫస్ట్ సినిమా అదే," అంటా ఆగేటప్పటికి అతను చెప్ప బోయే విషయానికి ఇది లీడ్ అయ్యుంటది అను కున్నాను.

ఆ తర్వాతింకేంటేంటో మాటాడేకా, "ఆ ప్రసాదు గారు పంపితే నీతో మాటాడ్డానికొచ్చాను," అన్నాడు.

"ఏం మాటాడ్డానికి జగ్గారావ్?"

"ఏముంటదీ! సినిమా అనుకుంటున్నారు మీతో," అంటా కాసేపు మాటాడి నేను రెడీ అయ్యాక కారెక్కించి తీసుకెళ్లేడు, ఆ ప్రసాదుగారు దిగిన హోటలు రోహిణీ ఇంటర్నేషనల్‌కి.

"సితార చూసేను మా బందర్లో," అంటా కాస్సేపదీ ఇదీ మాటాడిన ఆ కామినేని ప్రసాదుగారు, "ఆ సినిమాకి ఎంతిచ్చారు రెమ్యునరేషను?" అన్నారు.

"పాతిక. ఇంకా ఏడువేల ఐదొందలు బ్యాలెన్సి వ్వాలి," చెప్పేను.

ఏవో లెక్కలు గట్టాక, "కథా గిదా డైరెక్షన్ అన్నీ కలిపి ముప్పై రెండు వేలిస్తాను. ఇంతకుముందు మా బందరు రాలేదంటున్నారు గాబట్టి ఇపుడెళదాం. కథ అక్కడ ఆలోచించుకుందురుగాని," అన్నారా ప్రసాదు గారు.

మా గొప్ప కథకులు, కవి మల్లాది రామకృష్ణశాస్త్రి గారిలాంటి మహానుభావుల ఊరయిన ఆ మచిలీ పట్నం ఆ రాత్రి బయల్దేరేం.


అక్కడేదో లాడ్జీలో నన్ను పెట్టి పనుందంటా వాళ్లూరెళ్లేరా ప్రసాదుగారు. దాంతో... ఆ వూరి వీధులూ, దూరంగా ఉన్న సముద్రం ఒడ్డూ కల తిరుగుతా ఆలోచిస్తున్న నాకు గ్లామర్ క్యారెక్టర్ అంటా మొన్నామధ్య నాతో మాటాడిన భానుప్రియ గుర్తు కొచ్చింది. సితార లాంటి సినిమా తియ్యకూడదు అన్న ఇళయరాజా గుర్తొచ్చేరు.

ఔను... రొటీన్‌గా కాకుండా చాలా డిఫరెంట్ లైన్ ఆలోచించాలి అనుకుంటున్న నా మెదడు లోపలి ట్రాఫిక్‌లో ఏంటేంటో, ఎన్నెన్నో ఆలోచన్లు. ఏదీ నచ్చటంలేదు. కొన్నయితే ఆల్రెడీ వచ్చేసినట్టని పిస్తున్నాయి.

ఏదో చెయ్యాలి. ఆ చేసింది ఇలాగలాగుండ కూడదు అంటా అవస్థలు పడ్తున్నానుగానీ, కొత్త ఆలోచనలేం రావటంలేదు మరి. నాలుగురోజుల తర్వాత తిరిగి మద్రాసు బయల్దేరాను.

*

రామ్‌కుమార్ ప్రొడక్షన్స్ అని ఛాంబర్లో వాళ్ల బ్యానర్ పేరు రిజిష్టర్ చేసిన కామినేని ప్రసాద్ గారు సుబ్బరాయనగర్‌లో ఉన్న సీనియర్ మేకప్‌మేన్ సాంబయ్య గారింటి మీద ఆఫీస్ ఓపెన్ చేసేరు.



రోజూ వెళ్లి కథకోసం తెగ సతమతమవుతున్న నేను బెంగుళూరు నించి, అపరిచిత సినిమా ప్రింటు తెప్పించి సుభాషిణీ థియేటర్లో చూసేను. అడవిలో జరిగిన మర్డర్ మిస్టరీ అది.

అయితే,అలాంటిదే ఆలోచించాలిగానీ అది కాపీ కొట్టకూడదు అనుకుంటా అవస్థలు పడతా అడవి బ్యాక్‌డ్రాప్‌లో కథ రాయడానికి ఫిక్సయిపోయి ఆలోచిస్తుంటే అర్జంటుగా ఓసారి రమ్మంటా ఏడిద నాగేశ్వర్రావుగారి దగ్గర్నించి కబురు.

వెళ్లేనా రాత్రిపూట.

నేషనల్ అవార్డ్స్ ఎనౌన్స్‌మెంటొచ్చింది... *వెన్నెల్లో గోదారి అందం...* పాట పాడిన జానకిగారికి బెస్ట్ ఫిమేల్ సింగర్ అవార్డు, ఎడిటర్ అనిల్ మల్నాడ్‌కి బెస్ట్ ఎడిటర్ అవార్డు, సినిమాకి బెస్ట్ రీజనల్ ఫిల్మ్ అవార్డు వచ్చినియ్యి.

*

అంబర అగాధ శాంతిని అనుభవిస్తున్నాయి నా కళ్లు. సూర్యకాంతితో నింపుకోడానికి పాత్రలవలె తన పత్రాల్ని పైకెత్తి పట్టుకునే వృక్షానుభూతి నాలో మెదులుతోంది.

పచ్చిక మీంచి ఎండతో పైకి లేచే వెచ్చని నిశ్వాసం మల్లే నా మనసులోంచొక ఆలోచన పైకి లేస్తుంది...

ఆ తెల్లవారుఝామున ఆ ఠాగూరు గీతానికి చలం అను వాదం చదువుతూంటే 'బొయ్ఁ' మంటా అప్పలరెడ్డి కారు హారన్.

రాత్రే బట్టలు సర్దుకున్న నా పాత ఎర్ర బ్యాగ్ తీసుకుని గబగబ కార్లోకెళ్లి కూర్చున్నాను.

ఎయిర్‌పోర్ట్‌లో నాగేశ్వర్రావు గారితోపాటు కారు దిగిన నేను నా బ్యాగ్ పట్టుకుని నడుస్తుంటే

చూసినాయన, "ఎక్కడ సంపాయించేవీ పాత బ్యాగ్‌నీ? కొంచెం మంచిది తెచ్చుకోలేకపోయావా?" అన్నారు.

నవ్విన నేను, "ఇంకో మంచి బ్యాగ్ ఉందండీ. కావాలనే ఇది తెచ్చుకున్నాను," అన్నాను.


"ఎందుకంట?"

"అప్పుడు ఈ బ్యాగ్‌లో బట్టలు సర్దుకునే మా పసలపూడి నించి ఈ మద్రాసొచ్చింది."

నవ్వేస్తా నా భుజమ్మీద చెయ్యేసిన నాగేశ్వర్రావు గారు, "సెంటిమెంటా?" అన్నారు.

అవార్డు తీసుకోబోయే జనంతో నిండిపోయున్న ఆ ఢిల్లీ ఫ్లైట్‌కి, 'అవార్డ్ విన్నర్స్ ఫ్లైట్,' అని పేరు పెట్టారా ఎయిర్‌పోర్ట్ వాళ్లు.

మాలాగే రీజనల్ అవార్డ్ సంపాయించిన తమిళ సినిమా అచ్చమిల్లై అచ్చమిల్లై. దాని దర్శకులైన ద గ్రేట్ బాలచందర్‌గారు అప్పుడే లోపలికొచ్చి నా పక్కన కూర్చుంటా, "నువ్వు వంశీవని నేననుకుంటున్నాను,"



అన్న వెంటనే కంగారుపడిపోయిన నేను ఆయన కాళ్లకి నమస్కారం చేస్తే వారు నా తలమీద చెయ్యేసేరు.

ఆయన పక్కన ఒబ్బిడిగా కూర్చున్న నేను, "మీరు నిళల్ నిజమాగిరదు సినిమా తీయబోతున్న టైములో అసిస్టెంటుగా చేద్దామని చాన్నాళ్లపాటు మీ ఇంటిగేటు దగ్గర నిలబెడితే లోపలికి రానియ్యకుండా తరిమేశాడు మీ నేపాలీ గూర్కా. దాంతో మిమ్మ ల్నెప్పుడూ కలవలేకపోయేను," అన్నాను.

నవ్వేసినాయన, "పోన్లే ఇలా కల్సుకోవాలని రాసి పెట్టుంది," అంటా నా తల నిమిరేరు.

ఈ దర్శక మేధావి పక్కన కూర్చోబెట్టింది సితార. నా గురువు భారతీరాజాతో నా గురించి మాట్లాడింది సితార. రేపు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాతో కరచాలనం చేయించబోతుంది సితార. ఇంకా ఎందర్నో ఎన్నో విధాలుగా నాకు దగ్గరచేసిన సితార, ఏ వెన్నెల వేడికీ వాడిపోకుండా నిత్యం పరిమళించే జ్ఞాపకం అయి పోయిందీ సితార.

ఎంత పనిచేసిందీ సితారకి మూలమైన నా మహల్లో కోకిల నవల?

ఆ నవల రాయడానికి వెనకున్న ఆ మసకపిల్లి రాజుల కమలావతి కథ నన్ను తెగ కుదిపేస్తుంటే అదంతా గుర్తుకురావడం మొదలెట్టింది.

సీతాకోకచిలుక సినిమా రిలీజయ్యేక పని లేదు.

బయటెక్కడన్నా చేద్దారంటే వెళ్లి అడిగే అల వాటు లేదు. దాంతో ఏదన్నా చదవాలనిపిస్తే చదువుతా, రాయాలనిపించింది రాస్తా మొత్తానికి ఖాళీ గానే ఉన్న నేను ఆ వేళపొద్దుట తొమ్మిది దాటేకా మా పక్కనే ఉన్న థర్డ్ క్రాస్ స్ట్రీట్‌లో నడుస్తున్నాను. చల్లటి చెట్ల నీడలు, జనం బొత్తిగా లేని ఆ రోడ్డుమీద కూర గాయలోడు అరుస్తా, బండిని తోసుకుంటా వెళు తున్నాడు. సిరిసిరిమువ్వ ఆఫీసున్న ఆ బిల్డింగ్‌లో పనిచేసిన ఆడమనిషి వాళ్లింటి ఓనరిచ్చిన మిగిలి పోయిన కూరలు స్టీలు గిన్నెలో వేసుకుని బయట కొస్తుంది. పాతపేపర్లు కొనేవాడు అరవంలో అరుస్తా కూరగాయలోడ్ని క్రాస్ చేసుకుపోతున్నాడు. వీధి

మొదట్లో ఉన్న ఆ ఇంటి గేటు వేపు చూస్తుంటే కొడవటిగంటి కుటుంబరావు గారిల్లు కనబడేటప్పటికి చాన్నాళ్ల క్రితం జరిగింది గుర్తుకొచ్చింది... ఆవేళ అదే గేటు దగ్గర తెల్ల బట్టలేసుకుని నిలబడున్న కొడవగంటి కుటుంబరావుగార్ని చూసిన్నేను, ఎదురుగుండా ఉన్న ఆ తురాయిచెట్టు కింద ఆగి, ఆయన్నే చూస్తున్నాను.

అదే రోడ్డుమీంచి స్కూటర్ మీదెళ్తున్న పద్మాలయలో పి.ఆర్.ఒ. మోహన్‌కుమార్‌గారు బండాపి దిగెళ్లి నమస్కారం పెడతా, "ఆఫీస్‌కెళ్తున్నారా సార్?" అన్నారు కుటుంబరావుగార్ని.

ఔనంటా నవ్వినాయన, "ఆ కొత్తగా చేరిన డ్రైవర్‌కి మా ఇంటి అడ్రసు తెలీదు. గేటు దగ్గరుంటానని ఫోన్లో చెప్పడం వల్ల ఇక్కడ వెయిట్ చేస్తున్నాను," అన్నారు.

"ఈమధ్య అసలు రాయడం లేదేంటండీ?" అన్నారు మోహన్‌కుమార్.

మళ్లీ నవ్విన కుటుంబరావుగారు, "ఎక్కడబడితే అక్కడికి నడుచుకుంటూ వెళ్లి జీవితాన్ని చూస్తేనే గదా రాయగలం? వాళ్ల చందమామ ఆఫీసు కెళ్లడానికీ, తిరిగి రావడానికీ కారు పంపిస్తున్న నాగిరెడ్డి ఎక్కడ నడవనిస్తున్నారు నన్ను?" అంటా అపుడే వచ్చాగిన అంబాసిడరెక్కి వెళ్లిపోతున్నాయన్నలా చూస్తా ఉండిపోయేను.

'అయితే జీవితాన్ని చూస్తేనే రాయగలం అంతే గదా?' అనుకుంటా అలా ప్లే గ్రౌండు వైపు నడుస్తున్న నాకు అసలేం చెప్పినా జీవితంలో చూసింది మాత్రమే చెప్పే నా బాల్యమిత్రుడు రామరాజు జ్ఞాపకమొస్తున్నాడు

'ఈసారాడ్ని కల్సినపుడు ఇవాళా కుటుంబరావు గారన్నది చెప్పాలి,' అనుకుంటూ వెనక్కి తిరిగితే క్యారెక్టర్ యాక్టర్ అశోకన్ కార్లో షూటింగ్‌కెళ్తా కనిపించేరు.

*

తర్వాత నెల్లో ఆంధ్రా వెళ్లినపుడు రామరాజుని చూడ్డానికి వాళ్ల కోలంకెళ్లిన్నేను, ఆ ఊరు మొదట్లో ఉన్న ఆ నెహ్రూ బొమ్మ దాటుతున్నానో లేదో ఆడే ఎదురొచ్చేడు.

పలకరింపులయ్యేక మొన్న గుర్తొచ్చిందాడికి చెపితే... "అందుకేగదా ఆయన రచనల్లో అంత జీవం ఉంటదీ?... నీకిది తెలిసే ఉంటది బెంగాలీ డైరెక్టర్ సత్యజిత్ రాయ్ కలకత్తా మురికివీధులూ సందుల్లో కలతిరుగుతూ వుంటారంట ఎప్పుడూ... ఎందుకంటావ్? జీవితాన్ని చూడ్డానికే గదా?" అంటా అచ్చమ్మ పాక హోటేల్లో టీ తాగించేడు. ఆ తర్వాత వాళ్లూరి చివరున్న స్కూలు బిల్డింగ్ దాటేక వచ్చే గొప్పిరేవు వంతెనమీద కెళ్లి కూర్చున్నాం.

"మా ఊరవతల గోదారి ఒడ్డునున్న మసకపల్లిలో చూసిందొకటి చెపుతాను," అంటా మొదలెట్టి బాగా దెబ్బతినేసిన సూర్యంరాజుగారి ఫ్యామిలీ, అర్ధరాత్రి వాళ్లింట్లోంచి పారిపోయి రాత్రిళ్లల్లే పడవెక్కేసిన ఆ ఇంటి ఆడపడుచు కమలావతి గురించి చెప్పడం మొదలెట్టిన రామరాజు, బాగా రాత్రయ్యి రామచంద్రపురం మీంచెళ్లే లాస్ట్ బస్సొచ్చేదాకా చెపుతానే ఉన్నాడు.

"ఎంత జీవితం, ఎంత సస్పెన్స్ ఉన్నాయి ఇందులో! వాళ్లందరి పేర్లూ నేను మార్చేశాను. నువ్వు వాడదల్చుకుంటే బాగా సినిమాటిక్ చేసెయ్. వీలైతే ఆ సస్పెన్స్ దాచెయ్," అన్నాడు.

మద్రాసొచ్చిన నేను చాలా ఇంగ్లీష్ సిన్మాలు చూసేను. ముఖ్యంగా రోమన్ హాలిడే... టైమున్నప్పుడల్లా ఆ కమలావతి సస్పెన్స్ కథనం గురించి ఆలోచిస్తా దాని ఆధారంతో ఒక సినిమా కథ అల్లుకుని అందరికీ చెపుతుంటే, మా రామరాజుగాడు చెప్పిన కమలావతి కథ కొంచెం పక్కకెళ్లిపోయి దానికో షేపొచ్చేసింది.

మొన్న కన్యాకుమారి దగ్గర సీతాకోకచిలక షూటింగప్పుడు ఈ కథని మా గురువు భారతీరాజాకి చెపుతానంటే వద్దంటా ఆపేసిన అసిస్టెంట్ డైరెక్టర్ దొరసామిరెడ్డి, "ఫ్యూచర్లో నువ్వు డైరెక్టరయితే ఫస్ట్ ఫిల్మ్‌గా ఇదే చెయ్యి. కావాలంటే ఈలోగా నవల రాయి," అన్నాడు.

ఆ ఫ్లాష్‌బ్యాక్ అంతా తల్చుకుంటూ మద్రాసులో రైలుదిగి,ఇలాగ ఇంటికొచ్చేనోలేదో, "సరుకుల్లేవు, బియ్యంలేవు," అంటూ లిస్టిచ్చింది మా ఆవిడ.

అవన్నీ కొనడానికి నా దగ్గర డబ్బుల్లేవు. మరె లాగా? అనుకుంటుండగా మా అత్తగారు శేషమ్మ వాళ్లింటికాడ్నుంచి బయల్దేరేప్పుడు మా ఆవిడ మెళ్లో వేసిన నక్లెసు గుర్తొచ్చింది. లోపల దాచిన దాన్నిమ్మన్నాను.

మొన్నటిదాకా *శంకరాభరణం* ఆఫీసు ఉన్న ఆ బిల్డింగ్ ఓనర్ పుష్పాల సుందరబాబుగారు ఎగ్మూర్ బెనిఫిట్ సొసైటీలో పనిచేస్తారు. నే పట్టుకెళ్లిన నెక్లెస్‌ని అటూ ఇటూ తిప్పి చూసి, "ఇందులో బంగారంపాలు తక్కువ. తాకట్టుపెడితే వెయ్యిరూపాయిలకి మించి రాదయ్యా వంశీ," అన్నారు.

ముందు షాకైపోయి ఆ తర్వాత అయోమయంలో పడిపోయిన నేను, "పర్లేదు ఆ ఎమౌంటే ఇప్పించండి," అంటే మర్నాడు వాళ్ల సొసైటీలో నెక్లెస్‌ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చిచ్చేడా బాబుగారు.

ఆ వెయ్యి రూపాయలే చాలాసార్లు లెక్కెట్టిన నేను, 'ఈ డబ్బులు రెండు నెలల ఇంటి ఖర్చుల క్కూడా రావు మరెలాగ?' అంటూ ఇదవుతుంటే ఎమెస్కో క్రౌన్ సిరీస్ నవలల పోటీ ఎనౌన్స్‌మెంట్ కనిపించింది ఆంధ్రప్రభలో.

నవల సెలక్టయితే బహుమానం పదివేలంట. అసిస్టెంట్ డైరెక్టర్ దొరసామిరెడ్డన్నట్టు నేను అల్లుకున్న ఆ కథని నవల రాస్తే?

...ఇలా సంబరపడిపోడం మొదలెట్టేను. గాలి కొండ మీద చల్లగాలంతా నామీదకొచ్చేసింది. ఇంతా అంతా గానంత హుషారు.

ట్రస్టుపురానికి ఇంకో పక్కున్న ఆ ఏరియాని పులియూర్ సెకండ్ మెయిన్ రోడ్డంటారు. అందులో వున్న ఆ పదహారో నెంబరు పాతింట్లో చాలామంది అద్దెకుంటున్నాం. వివరంగా చెప్పాలంటే మా పక్క పోర్షన్‌లో జంధ్యాలగారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసే సత్యం (తర్వాత ఇ.వి.వి. సత్యనారాయణ), దానవతల స్టిల్స్ సత్యనారాయణ, ఎడంపక్కున్న నూతెనక ఎకౌంటెంట్ దేవదత్తు, పైన ముందు డ్రైవరూ ఆ తర్వాత ప్రొడక్షన్ మేనేజరూ అయిన హైస్పీడు రవి ఇలా చాలామంది. కామన్ లెట్రినూ, బాత్రూమ్. దాన్ని ఆన్చి వున్న నూతి దగ్గర గిన్నెలు తోముకుంటూ



ఆడోళ్లు చెప్పుకునే కబుర్లు. వాళ్ల మధ్యలో ఉన్న మా ఆవిడ బాగా అల్లరిచేస్తున్న మా పిల్ల శృతి కాలుకి పది అడుగుల పొడుగాటి తాడు కట్టేసి దాని చివర అక్కడున్న మందారచెట్టు మొదట్లో ముడేస్తుంది. కాళ్లకా తాడుండటంవల్ల మా ఇనపగేటు దాటకుండా అక్కడే ఆడుకుంటున్న మా పిల్లని చూసుకుంటా కటకటాల గుమ్మం దగ్గర కూర్చుని రాయడం మొదలెట్టిన నవల పేరు మహల్లో కోకిల.

కోట లోపల కోకిలకి సంబంధించిన చాప్టర్లు, సత్యం థియేటర్ వెనకాలున్న వెంకటగిరి రాజాగారి కుటుంబం ఉండే ఆ వైట్ బిల్డింగ్ వెనకాలున్న నిష్టల శాస్త్రి రూమ్‌లో కూర్చుని రాస్తున్నాను. రాజుల ఆడోళ్ల ఘోషాల గురించీ అదీ శాస్త్రి రూమ్‌కి ఎడాపెడా ఉంటున్న దివాణంలో జనం దగ్గర లాగుతాపోతున్న నేను, మధ్యమధ్యలో సత్యం థియేటర్లోకెళ్లి సినిమాలు చూస్తున్నాను. శాస్త్రి ద్వారా పరిచయమైన యువరాజా సాయికృష్ణ యాచేంద్రగారు కవి. సత్యసాయిబాబా మీద చాలా పాటలు రాశారు. ఆయనకి నేను చేస్తున్న పని చెప్పి, రాజుల ఘోషాల గురించీ అదీ చర్చిస్తున్నాను.

ఇలా కొన్నాళ్లకి పూర్తయిన మహల్లో కోకిల నవల కాయితాల్ని ఫెయిర్ చేసి ఆ ఎమెస్కో నవలల పోటీకి పంపి జవాబుకోసం ఎదురుచూస్తున్న నేను, రోజూ ఆ ఏరియా పోస్ట్‌మేన్ దగ్గరకెళ్లి సికింద్రాబాదు నించి నాకేవన్నా లెటరొచ్చిందా అంటావుంటే, 'లెటరూ ఇల్ల గిటరూ ఇల్ల పోయ్యా,' అనేసి అరవంలో అరుస్తున్నాడా మనిషి.

ఆవేళ మధ్యాహ్నం, "యో వంశీ ఉనుకెన్నామో రిజిస్టర్ పోస్టప్పా," అనేసి అరుస్తా వచ్చి, సంతకం పెట్టించుకుని కవరిచ్చి వెళ్లిపోతున్న ఆ పోస్ట్‌మేన్ జేబులో నలిగిన రూపాయి కాయితం పెట్టేను.

నా నవల పోటీలో సెలక్టయింది. బహుమానం పదివేలు. ఇంకో ఏడాదిదాకా ఇంటి ఖర్చుల గురించి ఆలోచించక్కర్లేదు. దాంతో నాలోపలి సందడి అలాగిలా లేదు. ఈ సంగతి నా ఫ్రెండ్ స్టిల్ సత్యనారాయణకీ, ఆ నిష్టల శాస్త్రికీ, సాయికృష్ణ యాచేంద్రగారికీ చెబితే చాలా ఆనందపడ్డారాళ్లు.

ఆ తర్వాత నెల్లో చంద్ర ముఖచిత్రంతో ప్రింటయిన ఆ మహల్లో కోకిల కాపీల పార్సిలు పట్టుకొచ్చిన ఆ ముసలి పోస్ట్‌మేన్ దర్మదురైకి కొత్త రెండు పది రూపాయల నోట్లిస్తుంటే దాన్ని జేబులో పెట్టుకుంటా ఆశీర్వదించేడు నన్ను. ఆ నవల చేత్తో పట్టుకుని పక్కనే ఉన్న స్టిల్ సత్యంతోపాటు టీ తాగుదామని హాలీవుడ్ హోటలుకి బయల్దేరేను. ఆ ట్రస్ట్‌పురం ఎంట్రీలో ఉన్న అశోకా పిల్లర్ దాటుతున్న మా పక్కనించే వెళ్లిన కార్లోంచి కనిపించిన కొడవటిగంటి కుటుంబరావుగారికి నమస్కారం పెట్టుకున్నట్టు వూహ.

ఆ హాలీవుడ్ హోటల్లో టీ తాగి దానిముందున్న తెలుగోడైన కాళ్లు లేని బాషా పాన్‌షాప్ దగ్గరకెళ్లి నా చేతిలో పుస్తకం చూపించేటప్పటికి, "తొందర్లో నువ్వు డైరెక్టర్‌వి అవుతావు," అంటా నా జీవితంలో మొట్టమొదటిగా ఆశీర్వదించాడు.

ఆ బాషా అన్నదే తల్చుకుంటా ముందుకెళ్తుంటే తన ఫ్రెండ్స్ గుంపు మధ్యలో నిలబడున్న శివ నవ్వుతా పలకరించేడు. ఇంతాజేస్తే అతనెవరో కాదు ఫస్ట్ క్రాస్ స్ట్రీట్‌లో ఉన్న కన్నడ హీరో రాజ్‌కుమార్‌గారి అబ్బాయి. ఆ తర్వాత కన్నడంలో పెద్ద హీరో... శివరాజ్‌కుమార్.

ఆ రాత్రే మహల్లో కోకిల పుస్తకాన్ని గుండెల మీద పెట్టుకు పడుకుని కళ్లు మూసుకున్న నేను నవల రాశానుగానీ రామరాజు చెప్పిన ఆ రాజుల కమలావతి సస్పెన్స్ కథని ఇందులో సరిగ్గా ఇమడ్చలేదని చాలా సార్లనుకున్నాను.

*

ఢిల్లీలో ఆగిన అవార్డ్ విన్నర్స్ ఫ్లైట్‌లోంచి దిగిన మమ్మల్ని కార్లలో ఎక్కించి అశోకా హోటల్లో దింపేరు.

ఫస్ట్ టైమ్ దిగిన ఆ స్టార్ హోటల్లో సౌకర్యాలన్నీ అనుభవిస్తా రిఫ్రెష్ అవుతుంటే,

“తొందరగా తయారవ్వండయ్యా అవతల విజ్ఞాన్‌భవన్‌లో రిహార్సలుంది,” అంటా నాగేశ్వర్రావు గారి ఫోను.

“ఇంచక్కా ఇక్కడ ఎంజాయ్ చేస్తుంటే రిహార్సలేంటండీ?” అన్నాను.

“ఏంటో కాసేపున్నాక చూద్దుగాని ముందు తయారవ్వు,” అంటా ఫోన్ కట్ చేసేరు.

ఆ విజ్ఞాన్‌భవన్ ఆడిటోరియం అవార్డ్ విన్నర్స్‌తో నిండిపోయుంది.

ఆ ఏడాది దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ తీసుకోడానికొచ్చిన సత్యజిత్‌రేని మొట్టమొదటిసారి చూసేను. ‘మ్యూజిక్ ఆఫ్ సత్యజిత్‌రే’ అని ఆయన మీద డాక్యుమెంటరీ తీసిన దర్శకుడు ఉత్పలేందు చక్రబర్తి కనిపించేరు. పార్ సినిమా తీసిన గౌతమ్ ఘోష్, సుహాసిని హీరోయిన్‌గా చేసిన కన్నడ సినిమా బందన డైరెక్టరు రాజేంద్రసింగ్ బాబూ, మలయాళం సినిమా ముఖాముఖం డైరెక్టర్ ఆడూర్ గోపాలకృష్ణన్ ఇంకా నజీరుద్దీ షా, షబనా ఆజ్మీ, విక్టర్ బెనర్జీ, రోహిణీ హట్టంగడీ... ఇలామందొచ్చేరుగానీ ఆ సంవత్సరం బెస్ట్ మేల్ సింగర్ అవార్డ్ విన్నరైన భీమ్‌సేన్ జోషిగారు రాలేదు.

రేపు అవార్డ్ ఫంక్షన్ జరిగే ఈ హాల్లోకి ఇవాళే వచ్చేసిన మేం, ‘ఏం చెయ్యాలా?’ అని చూస్తుంటే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాలాగా, అవార్డ్ అందించే మనిషిలాగ డూపులు నిలబడాలి. ఆ ఎనౌన్సర్ ఒకో అవార్డ్ విన్నర్‌ని పిలుస్తుంటే, వచ్చిన అవార్డ్ విన్నర్ అందుకున్నాక గౌరవనీయులైన ఆ ప్రెసిండెంట్ ఆఫ్ ఇండియాకి షేక్ హ్యాండిచ్చి ఆడియన్స్ వైపు తిరిగితే అదే టైములో స్టిల్ ఫోటోగ్రాఫర్ ఫోటో తీస్తున్నట్టు యాక్ట్ చేస్తున్నాడో మనిషి.

ఏంటిదంతా అంటే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చే టైము రెండు గంటలు మాత్రమే. ఈలోపే పూర్తి కావాల్సిన ఫంక్షన్‌లో ఎలాంటి డిలే కాకుండా చేస్తున్న రిహార్సలు ఇది అని తెల్సింది.

ప్రెసిడెంట్‌గా కె. బాలచందర్‌గార్ని నిలబడమంటే నవ్వుతూ కాదన్నారాయన. స్టేజి ఎక్కిన ఏడిద నాగేశ్వర్రావుగారు, ‘నేను నిలబడతాను,’ అన్నారు. ఎనౌన్సర్‌గా జానకిగారు. కొత్తగా, గమ్మత్తుగా ఉంది సీను...

మొదలైన రిహార్సల్లో ఎవరన్నా అవార్డ్ విన్నర్ స్లోగా వచ్చి డిలే చెయ్యడం జరిగితే కమిటీకి సంబంధించిన మనిషొచ్చి, “మీరు కూర్చున్న సీట్లోంచి డయాస్ మీదికి అడుగులు లెక్కెట్టుకుంటూ వచ్చి కరెక్ట్‌గా నలభై రెండో అడుక్కి కిందికి దిగిపోవాలి,” అంటున్నాడు.

ఇలాంటి గమ్మత్తయిన సీను ఇంతకు ముందెరగని నాకు చాలా గమ్మత్తుగా ఉంది.

మధ్యాహ్నం లంచ్ హాల్లో కనిపించారు రాధికా ప్రతాప్‌పోతన్ దంపతులు. కొత్తగా డైరెక్ట్ చేసినవాళ్లకి ఇందిరాగాంధీ అవార్డు ఇస్తారు. ఈ ఏడాది మీండుమ్ ఒరు కాదల్ కదై అన్న సినిమా డైరెక్ట్ చేసిన ప్రతాప్ పోతన్‌కొచ్చిందా అవార్డు. రాధిక దాని ప్రొడ్యూసర్.

“మధ్యాహ్నం ఈ ఢిల్లీ అంతా కల తిరగడాని కెళ్తున్నాం. నువ్వూ వస్తావా?” అంది రాధిక.

‘సరే,’ అంటా తలూపేను.

ఆటోలో వాళ్లిద్దరి మధ్యా నేను. వెళ్తున్న ఆటోని అక్కడక్కడ ఆపమంటా హుషారుగా దిగెళ్తున్న ఆ రాధిక రకరకాల ఫ్లాట్‌ఫారంమీది సామాన్లు కొనుక్కుతెస్తా, “ఇవి మద్రాసులో దొరకవు. బోల్డంత చవకిక్కడ,” అంటుంది.

నవ్వేసిన నేను “ఎవరన్నా సరే వాళ్లూరునించి పొరుగూరెళ్తే దొరికేవన్నీ కొత్తగా, చవగ్గా కనిపిస్తాయి,” అన్నాను.

“అంతేనంటావా?” అన్నాడా ప్రతాప్.

సాయంత్రం కనాట్ ప్లేస్ దగ్గరికి అనిల్ మల్నాడ్‌ని తీసుకువెళ్తున్న నాగేశ్వర్రావుగారబ్బాయి రాజా నన్ను చూసి, “మీరూ వస్తారా?” అన్నాడు.

“ఎందుకూ?” అన్నాను.

“ఎక్కడన్నా బార్ కనిపిస్తే బీర్ వేసి చికెన్ కబాబులు తినడానికి,” అన్నాడు.

“నేను బీరు తాగను.”

“పోనీ కోక్ కలిపిన రమ్ తాగుదురుగానీ,” అంటా, “బిఫోర్ లాస్టియర్ ఇదే న్యూఢిల్లీ సిరి పోర్ట్‌లో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌కి మనం వచ్చాం జ్ఞాపకముందా?” అన్నాడు.

“పదిహేను రోజులుండి సినిమాలు చూశాం గదా?” అన్నాను.

“అల్లు అరవింద్‌గారూ, మీరూ కల్సి చూసిన ఆ స్వీడన్ సినిమా... ఒక తొ్రిమూతోడి లవ్‌స్టోరీ చాలా బాగుందన్నారు కదా?”

“ఆఁ ఆఁ భలే సినిమా అది. దాని పేరు... మర్చిపోయేను.”

ఆ నేపాల్ బార్‌లోకెళ్లేసి అంతా కానిచ్చి తిరిగొచ్చిన మాకు అప్పుడే తెల్సింది, అవార్డ్ విన్నర్స్ అందరికీ ఈ అశోకా హోటల్లోపల కాక్‌టైల్ పార్టీ ఉందని.


*

మర్నాడు సాయంత్రం అవార్డ్ ఫంక్షన్ సందడి మొదలైంది, నిన్న రిహార్సల్ చేసిన విజ్ఞాన్ భవన్‌లో. వస్తున్న జనాల్లో నాకిష్టమైన యాంకర్ కోమల్ జె.బి. సింగ్ కనిపించింది. లాస్టియర్ ఫిల్మ్ ఫెస్టివల్లో యాంకరింగ్ చేసిందీవిడే. హీరోయిన్‌లాగ స్టేజ్ ఎక్కుతుంటే రెప్పార్పకుండా చూసేవాడ్నావిడగార్ని.

ఇప్పుడూ అదే చేస్తుండగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అయిన జ్ఞాని జైల్‌సింగ్, స్టేజ్‌మీదికొచ్చిన వెంటనే ఫంక్షన్ మొదలైంది.

ప్రొడక్షన్ కంపెనీ పేరు, సిన్మా పేరు, దాని డైరెక్టర్ పేరు ఎనౌన్స్ చేశాక ఆ విన్నర్‌ని స్టేజిమీదికి ఆహ్వానిస్తుందా అందాల కోమల్ జె.బి. సింగ్. ఆ రకంగా నాలుగు మూడుసార్లు నా పేరు చెప్పి మా విన్నర్స్‌కి అవార్డ్లు ఇచ్చేక నాలుగోసారి నన్ను పిల్చే రావిడ.

నిన్న చేసిన రిహార్సల్లో చెప్పిన ప్రకారం అడుగులు లెక్కెట్టుకుంటూ స్టేజ్ పైకెక్కిన నన్ను, ‘ఈ చిన్న కుర్రోడా డైరెక్టరూ?’ అన్నట్టు చూసిన ప్రెసిడెంట్ జైల్‌సింగ్, అవార్డ్ అందించాక షేక్ హాండ్ ఇచ్చే




టప్పుడు చెయ్యి కొంచెం గట్టిగా నొక్కి నవ్వడం నేనెప్పుడూ మర్చిపోలేను.

అలా ఆ ఫంక్షన్, రాత్రి డిన్నర్ అయిపోయాక ఆ అశోకా హోటల్‌కి దగ్గర్లో ఉన్న షీలా థియేటర్లో ఒక జెకోస్లెవేకియన్ ఫిల్మ్ ఆడ్తుంటే చూద్దారని ఒంటరిగా వెళ్తున్న నాకు, సినిమాలో షాట్‌లాగ మన భారతదేశం ప్రెసిడెంట్ నవ్వుతూ నన్ను చూసి గట్టిగా షేక్ హేండిచ్చింది మళ్లీ మళ్లీ గుర్తొస్తుంది.

టికెట్ కొనుక్కుని లోపలికెళ్లాను.

అడవిలో తప్పిపోయినొక అమ్మాయి పడే భయానకమైన అవస్థలు ఆ సినిమా కథ.

తర్వాత కొన్నాళ్లకి తలకోన లోపల జరిగిన అన్వేషణ షూటింగ్‌లో ఒంటరిగా మా వెనకాల నడిచొస్తున్న భానుప్రియ అచ్చం ఈ సినిమాలో అమ్మాయిలాగ మాయమైపోడంతో చాలా గందరగోళం జరిగింది.

ఐపోలేదింకా...



కవిత

# పొలాలు గెలిచాయి

## దర్భశయనం శ్రీనివాసాచార్య

ఆకలితో మనిషి ప్రాణాలు ఎప్పుడూ ఓడిపోవద్దని
కోరుకుంటూ ఫలాలనిచ్చే దయామయపు పొలాలు
ఇవాళ ఒక పోరాటంలో గెలిచాయి

లేచి, కదిలి, అడగకపోతే ఇక అడుక్కే పోతామన్న
తెలివిడితో  తెగించి మట్టి ధైర్యపు వెన్నుల చేవతో
మోహరించి పోరిన రైతులు గెలిచారు

పెనుగులాటలోంచే మొలకల పచ్చదనం లేస్తుందని
గర్భగతంగా తెలిసిన విత్తనాల కలలు గెలిచాయి

దేశం పరుగెత్తుతుందనే వాగ్దాటుల హోరును తట్టుకుని
ఆకుపచ్చజెండాల్లా సిలసిలా కదిలిన
ట్రాక్టర్లు గెలిచాయి

నిందల నిష్ఠురాల తొక్కిళ్ల బెదిరింపుల ఒత్తిళ్ల
వ్యూహాలకు బెదరక సడలక నినదించిన
గొంతులు గెలిచాయి

ప్రత్యక్ష సాక్షులై మట్టిపాదాల బాధల్ని పట్టి చూసి
వాటి ఉడుకును ఇష్టంగా మోసిన రహదారులు గెలిచాయి

న్యాయోద్యమ నినాదాల్ని నలుదెసలకూ మోసుకెళ్లి
ఊరూరికీ వాడవాడకూ అందించిన
వాయుబృందాలు గెలిచాయి

పొలాల తరపున నిల్చుని తమ చింతనా
బీజసారాన్ని జోడించి
అండగా మాట్లాడిన స్వేచ్ఛాస్వరాలు గెలిచాయి

చీకటి కమ్ముకున్నపుడల్లా పోరాటాలే వెలుతురు ప్రభాతాల్ని
తెచ్చాయని రుజువు చేసే చరిత్ర పేజీలు గెలిచాయి


అయితే, గెలిచామని ఇవాళ పొలాలు విశ్రమించడం లేదు
ధాన్యం గింజలకు ధర భరోసా, గౌరవ పీఠమూ దక్కేదాకా
అవి పోరాడుతూనే వుంటాయి విరామరహితంగా–
సేద్యమంటేనే పోరాటమని వాటికి తెలుసు కనుక!



*దర్భశయనం శ్రీనివాసాచార్య తెలుగు, ఇంగ్లీషులో కవిత్వం రాస్తున్న కవి. తెలుగులో 11 కవితాసంపుటాలు, ఇంగ్లీషులో ఒకటి ప్రచురించారు. విమర్శనాత్మక వ్యాససంకలనం 'ఇష్ట వాక్యం' ప్రచురించారు. 'కవిత్వం' శీర్షికన వార్షిక కవిత్వ సంకలనాలకు సంపాదకత్వం వహించారు. ఫ్రీవర్స్ ఫ్రంట్, తెలుగు యూనివర్శిటీ పురస్కారాలతోపాటు అనేక అవార్డులను పొందారు.*

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Premier Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**